

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 11 జనవరి 2023

ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నిక

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ డివిజన్ ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఎన్నికలు మంగళవారం నిర్వహించారు.డివిజన్ అధ్యక్షునిగా సిరిమల్లె వెంకన్నగౌడ్,ప్రధాన కార్యదర్శిగా పందిరి లక్ష్మణ్,కోశాధికారిగా బంటు నాని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వీరి ఎన్నిక పట్ల మిర్యాలగూడ డివిజన్ ఫొటో వీడియోగ్రాఫర్స్ హర్షం వ్యక్తం చేశారు.పనిచేసే వారికి పదవులు వాటంతట అవే వస్తాయని పలువురు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక క్యాంప్ గ్రౌండ్ లో ఎన్నికైన వారికీ సన్మానం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సిరిమల వెంకన్న గౌడ్ మాట్లాడుతూ అభివృద్ధి చేయంగా కొత్త కమిటీ పని చేస్తుందని తెలిపారు.ఏ ఒక్క ఫొటోగ్రాఫర్‌కు కష్టం వచ్చినా నేనున్నామంటూ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లు ఎండి యూసఫ్, గంధం నాగరాజు, పగిలిన వెంకన్న, గుగులోతు పాండు నాయక్ వసంత, చారి, నాగార్జున, సైదా రాజు తదితరులు పాల్గొన్నారు.

కొలనుపాకలో గ్రామసభ

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ సభ నిర్వహించారు తహసీల్దార్ రామకృష్ణ హాజరై గ్రామంలో నిర్మించిన 64 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై అవగాహన కల్పించారు. 67 మంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావాలనిఅప్లయ్ చేసుకోగా 64 మందికి మంజూరు చేసినట్టు తెలిపారు ఒక్కొక్కరిగా అర్హులైన వారిగా గుర్తించి పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్ ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,గ్రామ ఉపసర్పంచ్ మామిడాల అనిత అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మామిడాల నరసింహులు, వార్డు సభ్యులు రాజశేఖర్, బాలరాజు, మహేష్ ,కరుణ రాజు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వర్గ విభేదాలకు... గ్రూపు రాజకీయాలకు కాంగ్రెస్‌కు పెట్టింది పేరు... రాష్ట్ర నాయకత్వంలో గ్రూపు రాజకీయాలు ఉండగా... ఉమ్మడి నల్గొండ జిల్లాలోనూ కూడా కాంగ్రెస్ గ్రూపు రాజకీయాలు నడిపిస్తుంది. ఉమ్మడి జిల్లాలో ముగ్గురు అగ్రనేతలు ఉన్నప్పటికీ వారు గ్రూపులుగా విడిపోయి ఎవరికి వారే రాజకీయాలు చేస్తూ నియోజకవర్గాల పై పట్టు సాధించేందుకు కష్టాలు పడుతున్నారు. ఉమ్మడి జిల్లాలో గత ఎన్నికల్లో చిరుమర్తి లింగయ్య, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇద్దరు కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. గెలిచిన వెంటనే అభివృద్ధి పేరిట చిరుమర్తి లింగయ్య అధికార బీఆర్ఎస్ గూటిలో చేరారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సైతం అధికార పార్టీలో చేరేందుకు విశ్వ ప్రయత్నాలు చేసి విఫలం చెందారు. చివరికి కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీలో చేరి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి తిరిగి బీజేపీ తరఫున పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా లోని 12 నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే కొనసాగుతున్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న రెండు పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్ హస్తగతం చేసుకోవడంతో వారి సహకారంతో గులాబీకి కంచుకోటగా మారిన ఉమ్మడి నల్గొండ జిల్లాలో పూర్వ వైభోగం తెచ్చుకునేందుకు నేతలు అష్ట కష్టాలు పడుతున్నారు. వారిలో ఐక్యత లేకపోవడం కారణంగా జిల్లాలో కనీసం తమ ఉనుకిని కాపాడుకునే పరిస్థితి కనిపించడం లేదు.



బరిలో నిలిచేదెవరో..?

నవతెలంగాణ- మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో ముగ్గురు అగ్ర నేతలు చలామణి అవుతున్నారు. పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్న కుందూరు జానారెడ్డి, నల్గొండ భువనగిరి ఎంపీలు ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర్ రెడ్డిలు ఎవరికి వారే గ్రూపు రాజకీయాలు చేస్తున్నారు. గతం నుంచి నేటి వరకు ఒక్కొక్కరు రెండు నియోజకవర్గాల్లో పెత్తనం చెలాయిస్తూ తమ అనుమాయకులకే ఎమ్మెల్యే టికెట్లు ఇప్పించుకుంటున్నారు. అదనంగా మరో నియోజకవర్గంపై దృష్టి పెట్టి తమ అనుచరణాన్ని పోషిస్తూ రాజకీయాలు చేస్తున్నారు. కుందూరు జానారెడ్డి సొంత నియోజకవర్గమైన నాగార్జునసాగర్ తో పాటు మిర్యాలగూడ దేవరకొండ, ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్‌నగర్, కోదాడ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండ, నకిరేకల్, మునుగోడు, దామోదర్ రెడ్డి సూర్యాపేట తుంగతుర్తి నియోజవర్గాలలో పెద్దదిక్కుగా ఉంటూ పార్టీని నడిపిస్తున్నారు.

కనిపించని ఐక్యత....

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్కు సంస్థాగతంగా మంచి ఓటు బ్యాంకు ఉన్నప్పటికీ కాంగ్రెస్ నాయకుల్లో ఐక్యత లేకపోవడం కారణంగా గత రెండు ఎన్నికల్లో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. ఇప్పుడు ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది వారిలో ఐక్యత లేకపోవడంతో మరో మారు పరాభవం ఎదుర్కోవాల్సి వస్తుందని జిల్లా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఆ నలుగురు నేతల నియోజకవర్గాలలో మరొకరు జోక్యం చేసుకోకూడదని బలమైన ఒప్పందం ఉన్నప్పటికీ జిల్లాలో ఉన్న ఇద్దరు ఎంపీలు తమ వర్గాలను ఏర్పాటు చేసుకోవడంతో బడా నాయకుల్లో అసంతృప్తి నెలకొని గ్రూపులుగా విడిపోయే పరిస్థితి ఏర్పడింది. ఆయా నియోజవర్గాలలో పార్టీ నాయకులు కార్యకర్తలు వర్గాలుగా విడిపోయి గ్రూపు రాజకీయాలు చేస్తున్నారు. బడా నేతల ఆశీస్సులు తమకే ఉన్నాయని వచ్చే ఎన్నికల్లో టికెట్టు తమకే వస్తుందని ఆశతో ఉన్నారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడం లోను కూడా గ్రూపులుగా విడిపోయి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో వర్గ పోరు తీవ్రతరమైంది. ఈ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి గ్రూపు పోరు.. గ్రూపు రాజకీయాల్లో తలనొప్పిగా మారింది

టికెట్ కోసం పోటీపడుతున్న ఆశావాహులు

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం అన్ని నియోజకవర్గాలలో ఆశావాహులు పోటీ పడుతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఆశావాహుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. అంతేకాకుండా అధికార పార్టీ నుండి టికెట్ రాని పక్షంలో కాంగ్రెస్ టికెట్ దక్కించుకోవాలనే ప్రయత్నాల్లో నేతలు ఉన్నారు. నల్గొండ నియోజకవర్గం నుండి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని ముందే ప్రకటించడంతో అక్కడ దుబ్బాక నరసింహారెడ్డి టికెట్ ఆశిస్తున్నారు. భువనగిరి నుండి

- కాంగ్రెస్ లో పెరుగుతున్న పోటీ
- గ్రూపులుగా విడిపోయిన నాయకులు
- పార్టీ కార్యక్రమాలకే పరిమితమైన నేతలు
- అగ్ర నేతల మద్దతు కలిసొచ్చేనా
- అయోమయంలో కాంగ్రెస్ శ్రేణులు

డీసీసీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్, ప్రోత్నాథ్ ప్రమోద్ కుమార్, తంగిళ్ల రవికుమార్, ఆలేరు నుంచి బీర్ల ఐలయ్య, అయోధ్య రెడ్డి, దేవరకొండ నుండి మాజీ ఎమ్మెల్యే బాలు నాయక్, కిషన్ నాయక్, జగన్ లాల్, బిల్యా నాయక్, వర్త్య రమేష్ నాయక్, నకిరేకల్ నుండి దైద రవీందర్, కొండేటి మల్లయ్య, సూర్యాపేట నుండి దామోదర్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, తుంగతుర్తి నుండి అద్దంకి దయాకర్, వడ్డేపల్లి రవి, మునుగోడు నుండి పాల్వాయి స్రవంతి, చలమల కృష్ణారెడ్డి, పున్న కైలాస్ నేత, మిర్యాలగూడ నుండి కుందూరు జానారెడ్డి, రఘువీరా రెడ్డి, అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, ఇరుగు మధు, నాగార్జునసాగర్ నుండి కుందూరు జానారెడ్డి లేకపోతే అతని కుమారులు జయ వీర్ రెడ్డి, రఘువీరారెడ్డి, కోదాడ నుంచి పద్మావతి, పందిరి నాగిరెడ్డి, హుజూర్‌నగర్ నుండి నల్గొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి పోటీ పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

నాలుగు తప్ప... మిగిలిన చోట పోటీ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాలుగు నియోజవర్గాలు తప్ప మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో టికెట్ కోసం ఆశవాహులు పెద్ద ఎత్తున పోటీపడుతున్నారు. ఆయా నియోజకవర్గాలలో వర్గాలుగా విడిపోయి ఇప్పటినుండే టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మిర్యాలగూడ నియోజవర్గంలో బత్తుల లక్ష్మారెడ్డి ఎంపీలు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో టికెట్ దక్కించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. అలుగుబెల్లి అమరేందర్ రెడ్డి, శంకర్ నాయక్‌లు జానారెడ్డి మద్దతుతో టికెట్ దక్కించుకోవాలని చూస్తున్నారు. భువనగిరిలో ముగ్గురు కూడా తీవ్ర పోటీ పడుతున్నారు. ఇందులో తంగిళ్ళ రవికుమార్ రేవంత్ రెడ్డి వర్గం కాగా ప్రమోద్ కుమార్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మద్దతుతో, అనిల్ కుమార్ జానా రెడ్డి మద్దతుతో టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. దేవరకొండలో బాలు నాయక్ కు జిల్లా అగ్ర నేతల మద్దతు ఉండగా, బిల్యా నాయక్‌కు రేవంత్ రెడ్డి మద్దతుతో ఉన్నారు. మిగిలిన కిషన్ నాయక్, జగన్‌లాల్, రమేష్ నాయక్ లు సైతం బడా నేతల ఆశీస్సులతో ముందుకు వెళ్తున్నారు. నకిరేకల్‌లో కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో దైద రవీందర్ జానారెడ్డి సహకారంతో కొండేటి మల్లయ్య టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. బీఆర్ఎస్ టికెట్ ఆశిస్తున్న మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంకు బీఆర్ఎస్ టికెట్ రాకపోతే కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసే అవకాశం ఉందని ప్రచారం జరుగుతుంది. రేవంత్ రెడ్డితో వేముల వీరేశంకు మంచి సంబంధాలు ఉన్నాయని ప్రచారం కూడా నడుస్తుంది. సూర్యాపేటలో దామోదర్ రెడ్డి కాంగ్రెస్ నుంచి ఎలాగైనా పోటీ చేస్తారని ప్రచారం నడుస్తున్న రేవంత్ రెడ్డి సహకారంతో పటేల్ రమేష్ రెడ్డి కూడా టికెట్ దక్కించుకునే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తుంది. తుంగతుర్తిలో రేవంత్ రెడ్డి సహకారంతో అద్దంకి దయాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో వడ్డేపల్లి రవి టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మునుగోడులో గత ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన పాల్వయి స్రవంతి, ఉన్నాం కైలాస్ నేత ఒకటైనట్టు ప్రచారం నడుస్తుంది. రేవంత్ రెడ్డి ఆశీస్సులతో చలమల కృష్ణారెడ్డికి టికెట్ వస్తుందని ప్రచారం జరుగుతుంది. కోదాడలో పద్మావతి కు దాదాపు టికెట్ ఖాయమని ప్రజల్లో చర్చ ఉన్నప్పటికీ రేవంత్ రెడ్డి వర్గానికి చెందిన సామాజిక వేత్త పందిరి నాగిరెడ్డి బలంగా టికెట్ ఆశిస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. చాప కింద నీరులా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల్లో వెళుతున్నట్లు నిఘవర్గాలు చెప్తున్నాయి. మిగిలిన హుజూర్నగర్ నల్గొండ, నాగార్జునసాగర్ బడా నాయకులే ఉండడంవల్ల ఈ నియోజకవర్గాల్లో పోటీ కనిపించడం లేదు.

బరిలో నిలిచేదెవరో...

ఉమ్మడి జిల్లాలో ప్రధానంగా ఎనిమిది నియోజకవర్గాలలో కాంగ్రెస్ టికెట్ కోసం ఆశావాహుల పోటీ పెరుగుతుండడంతో రానున్న ఎన్నికల్లో ఎవరికి టికెట్ దక్కుతుందోనని ప్రజల జోరుగా చర్చ జరుగుతుంది. ఏ వర్గం వారికి టికెట్ ఇప్పించుకుంటారో... ఎవరైతే గెలుస్తారో చర్చ కూడా జోరుగా నడుస్తోంది. బడా నేతల ఆశీస్సులు ఎవరికి ఎక్కువగా ఉంటుంది... ఎవరు బరిలో నిరుస్తారో .. టికెట్టు దక్కని పక్షంలో ఏ నియోజకవర్గం నుండి ఎవరు పార్టీ ఫిరాయింపులకు పాల్పడతారో.. అన్న చర్చ కూడా నడుస్తోంది. దీంతో కాంగ్రెస్ అభ్యర్థులు ఎవరో... ఎవరికి అదృష్టం కలిసి వస్తోదో అని ప్రజల్లో చర్చ నడుస్తుంది.

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ



జీవనోపాధి కోసం వివిధ రాష్ట్రాల నుండి వస్తున్న వలస కార్మికులకు కనీస వేతనాలు అందే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవన్లో జిల్లా వ్యాప్తంగా వివిధ రైస్ మిల్లులో పనిచేస్తున్న వలస కార్మికుల మేస్త్రీల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ యాజమాన్యాలు వలస కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా కూలి రేట్లు తక్కువ ఇస్తూ వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. లేబర్ అధికారులు జిల్లా కలెక్టర్ వలస కార్మికుల పని ప్రదేశాలను సందర్శించి వాళ్లకు అందాల్సిన వసతులు అందే విధంగా యాజమాన్యాలకు సూచించాలని కోరారు ప్రమాదాలు జరిగినప్పుడు ఎలాంటి నష్టపరిహారం లేకుండా పార్థివ దేహాలను సొంత రాష్ట్రాలకు కూడా తీసుకపోలేని స్థితిలో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు వలస కార్మికుల సామాజిక భద్రత చట్టం ప్రకారం వారికి రవాణా ఖర్చులు నివాసయోగ్యమైన స్థలాలు కల్పించాల్సిన బాధ్యత యాజమాన్యాలపై ఉన్నదని అన్నారు. సందర్భంగా రైస్ మిల్ వలస కార్మికుల కన్వీనింగ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్ గా సూరజ్ పటేల్ కో కన్వీనర్స్ గాసందీప్ కుమార్ , గణేష్ పటేల్, రామ్ పటేల్ , సభ్యులు గా దిలీప్, అభిమన్యు ,రణధీర్ కుమార్, పూలన్ సింగ్ తదితరులు ఉన్నారు. తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, అవుట సైదులు, జిల్లా సహాయ కార్యదర్శులు దండంపల్లి సత్తయ్య, కానుగు లింగస్వామి, హమాలీ ఫెడరేషన్ నాయకులు సాగర్ల యాదయ్య ,గుణ గంటి రామచంద్రం ,సూరజ్, నెలకొంది రాసి లింగయ్య ,తాడ్వాయి రాములు, పూలన్ సింగ్ ,గణేష్ పటేల్ ,రామ్ పటేల్ ,రణధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

నవతెలంగాణ-పెద్దవూర



అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డి అన్నారు.మంగళవారం మండలకేంద్రంలో గిరిజన సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ ఆహ్వానం మేరకు విద్యార్థులకు నూతన బ్యాగులు, ట్రంక్ బాక్సులు, షూలు పంపిణీ చేశారు.విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల విద్యాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమన్నారు.తెలంగాణ రాష్ట్రం వచ్చాక నిరుపేదలైన షెడ్యూల్ కులాలు, తెగలు, మైనార్టీలు, బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని అన్నారు. కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు అన్ని వర్గాలకు గురుకులాలను తీసుకొచ్చిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని కొనియాడారు. ఒక్క విద్యార్థికి లక్షా 25 వేల రూపాయలు ఖర్చు చేయడం గొప్ప విషయమని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని రాణించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ చెన్ను అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరి సాగర్ ఎంపీపీ భగవాన్‌నాయక్, సర్పంచ్ నడ్డి లింగయ్యయాదవ్, ఎంపీటీసీ కృష్ణారావు, పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- ఎమ్మెల్యే భగత్‌కుమార్

నవతెలంగాణ-పెద్దవూర



విద్యార్థులకు తాజా కూరగాయలతో నాణ్యమైన భోజనం అందించాలని నాగార్జునసాగర్ ఎంఎల్ఏ నోముల భగత్ అన్నారు.సోమవారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈసందర్భంగా పాఠశాలలో భోజనం అందుతున్న తీరును, విద్యాబోధన జరుగుతున్న విధానాన్ని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులతో కాసేపు ఆత్మీయతతో వారి విద్యాభ్యాసంపై ముచ్చటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ నీళ్లను విద్యార్థులకు అందించాలని అన్నారు.అవసరమైతే తాగునీరు వేడి చేసి విద్యార్థులకు ఇవ్వాలన్నారు.వంటగది పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాల ఆవరణవంటగదులు,విద్యార్థుల బెడ్‌రూమ్‌లు పరిసరాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గుటుక వెంకటరెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, మెండే సైదులు,రాజేష్‌నాయక్, శివాజీనాయక్, మల్లికార్జున్,తదితరులు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం రసాభాస

నవతెలంగాణ -రామన్నపేట

- మా నిధులు మాకు ఇవ్వాలని సభలో బైటాయించి నినాదాలు చేసిన ఎంపీటీసీలు
- మెజార్టీ మేరకే నిధులు కేటాయించుకుంటే ప్రతిపక్షం ఎంపీటీసీల పరిస్థితి ఏంటి..?
- స్థానిక ఎమ్మెల్యే ఇలాంటి వాటిని ప్రోత్సహించడం శోచనీయం : సీపీఐ (ఎం) ఎంపీటీసీలు





ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడిన మాకు జనాభా ప్రాతిపదికన నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సర్వసభ్య సమావేశాన్ని సీపీఐ(ఎం) ఎంపీటీసీలు స్థానిక ఎంపీపీ, ఎంపీడీవో తీరుకు నిరసనగా నినాదాలు చేస్తూ సభను స్తంభింపజేశారు. సర్వసభ్య సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగా సీపీఐ (ఎం) ఎంపీటీసీ, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు బడుగు రమేష్, వెల్లంకి ఎంపీటీసీ ఎర్రోళ్ల లక్ష్మమ్మ 'మా నిధులు మీ ఇష్టాసారంగా ఎనిమిది మంది ఎంపీటీసీలకే ఎలా కేటాయించుకుంటారని, మాకు నిధులు ఇస్తామని సభాముఖంగా హామీ ఇవ్వాలి'అని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. సభలో పోడియం ఎదుట బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ఎంపీటీసీ వేమవరం సుదీర్ బాబు, బీఆర్ఎస్ ఎంపీటీసీలు ఎండి.రెహన్, మాదురి జ్యోతి, పూస బాలమణిలు సీపీఐ (ఎం)ఎంపీటీసీలకు మద్దతిచ్చారు. ఈ సందర్భంగా అధికార పక్ష, ప్రతిపక్ష ఎంపీటీసీలకు వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో సభ ఆసాంతం రసాభాసగా మారింది. ప్రతిపక్ష పార్టీల ఎంపీటీసీలకు కూడా రావాల్సిన నిధులను ఇవ్వాలని సీపీఐ(ఎం)ఎంపీటీసీలు డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రతిపక్ష ఎంపీటీసీలను అగౌరపర్చే విధానాన్ని ప్రోత్సహించడం సరికాదని వారు ఈ సందర్భంగా తమ అసహనాన్ని వ్యక్తం చేశారు. స్థానిక ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి కక్ష సాధింపు చర్యలు చేయడం సరికాదని, సీపీఐ (ఎం) ఎంపీటీసీల సహకారంతో ఎంపీపీ పదవి పొంది ఈరోజు విశ్వాసాన్ని మరచి వ్యవహరిస్తున్నారని, తమ నిధులు తమకు ఇస్తామని హామీ ఇచ్చేంతవరకు సభను జరగనివ్వమని వైస్ ఎంపీపీ ఉపేందర్, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, జ్యోతి, సుధీర్ బాబు తేల్చి చెప్పారు. ఎంపీపీ జ్యోతి సభను సాగనివ్వాలని ఎజెండా అంశాలు చర్చించాలని ఎంపీటీసీలను కోరినా ఫలితం లేకుండా ఆందోళన కొనసాగిస్తుండడంతో చేసేదేమీలేక ఎంపీపీ సభను ఇంతటితో ముగిస్తున్నట్లు ప్రకటించి వెళ్లిపోయారు. దీంతో ఎలాంటి ఎజెండా అంశాలు చర్చించకుండానే సభ ముగిసింది.

అయోమయానికి గురైన అధికారులు

'మా నిధులు మాకు' ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఎంపీటీసీలు మండల సర్వసభ్య సమావేశంలో ఆందోళన నిర్వహిస్తున్న సందర్భంలో ఎజెండ అంశాల మేరకు అధికారులను తమ నివేదికలను చదివి వినిపించాలని ఎంపీపీ జ్యోతి సూచించగా, తాము ఆందోళన చేస్తుంటే ఎట్లా మాట్లాడతారని ఎంపీటీసీలు అధికారులను అడ్డుకున్నారు. ఇలా పలుమార్లు జరగడంతో అధికారులు మాట్లాడాలో వద్దో తెలియక అయోమయానికి గురవుతూ తెల్ల ముఖమేసి నిలుచుండిపోయారు. కరవమంటే కప్పకు కోపం... విడవమంటే పాము కోపం లా తయారయింది అధికారుల పరిస్థితి.

నిరుపేద కుటుంబాలకు అండగా సీఎంఆర్ఎఫ్

నవతెలంగాణ -బొమ్మలరామరం



నిరుపేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ వరం లాంటిదని సర్పంచ్ బీరప్ప అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు మంగళవారం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ..ఆలేరు ఎమ్మెల్యే గొంగడి సునీత మహేందర్ రెడ్డి సహాయంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఇంటింటికి వెళ్లి అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ కొండోజి ఆంజనేయులు,గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట సాయి రెడ్డి,దేవస్థాన కమిటీ చైర్మెన్‌సింగిరెడ్డి మహిపాల్ రెడ్డి,వాడు సభ్యులు మాలతి మల్లేష్,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి,అంజిరెడ్డి,మనేందర్,ఎస్సీఎల్ ప్రెసిడెంట్ ఎల్లయ్య ,తదితరులు పాల్గొన్నారు.

మగ్గం శిక్షకులకు సర్టిఫికెట్ల ప్రదానం

నవతెలంగాణ-నకిరేకల్

నాబార్డు సహకారంతో ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మొగ్గం శిక్షకులకు మంగళవారం సర్టిఫికెట్లను ప్రధానం చేశారు ఈ సందర్భంగా నాబార్డు డిడిఎం వినయ్ కుమార్ మాట్లాడుతూ మహిళలు మగ్గం శిక్షణను సద్వినియోగం చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మల్లేష్, ఐఆర్డిఎస్ అధ్యక్షులు వాడపల్లి రమేష్, నకిరేకల్ డైరెక్టర్ యానాల వెంకట్ రెడ్డి ,సీఈఓ సైదులు శిక్షకురాలు రాధ పాల్గొన్నారు.



ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలుగా ప్రభావతి

నవతెలంగాణ- నల్లగొండ



ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలుగా నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి ఎన్నికయింది. కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో ఈ నెల 6 నుండి 9 వరకు జరిగిన ఐద్వా జాతీయ 13వ మహాసభలలో కేంద్ర కమిటీ ని ఎన్నుకున్నారు. 1992లో చదువు వెలుగు ద్వారా ఉద్యమాలలోకి వచ్చి ప్రజానాట్యమండలి కళాకారునిగా వ్యవసాయ కూలీల ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించి కూలీరెట్లు భూమి సమస్యలపై అనేక కార్యక్రమాలు నిర్వహించింది.. తదనంతరం మహిళా సంఘం నల్గొండ డివిజన్ కార్యదర్శిగా ప్రస్తుతం ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతుంది. భవిష్యత్తులో మహిళల సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తామని అనునిత్యం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని ఇచ్చిన పదవి బాధ్యతను అలంకరణ ప్రాయంగా కాకుండా ప్రజా ఉద్యమ పోరాటాలకు ఉపయోగపడే విధంగా చేస్తానని ఆమె తెలిపారు.



పెయింటింగ్ కార్మికుడికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-మిర్యాలగూడ

బిల్లింగ్ పెయింటింగ్ కార్మికుడికి బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థికసాయం అందజేశారు.పట్టణంలోని. సుందర్ నగర్ కాలనీకి చెందిన జూకూరి సతీష్ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు కాలు చేతికి గాయాలయ్యాయి.సీఐటీయూ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి యాజమాన్యంతో మాట్లాడి అతని కుటుంబానికి రూ.34 వేల సాయం అందించారు.ఆ కార్మికుడికి పూర్తి వైద్య సహాయం యాజమాన్యం భరించేలా ఒప్పించారు.మంగళవారం బాధిత కార్మికుడికి సీఐటీయూ రాష్ట్ర నాయకులు డబ్బికార్ మల్లేష్,జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి చేతుల మీదుగా ఆర్థికసాయం అందజేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బీఎం.నాయుడు, బంటు రామారావు,పెయింటింగ్ అధ్యక్షులు మందరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్కే సైదులునాయక్, ఉపాధ్యక్షులు నాగుల్‌మీరా, కోశాధికారి పాశం గోవర్ధన్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి గౌస్, ఉపాధ్యక్షులు వలపట్ల సురేందర్, ప్రచార కార్యదర్శి కురుమేటు సోములు, సహాయకుశాధికారి బుజ్జిబాబు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పేదలకు దుప్పట్లు పంపిణీ

నవతెలంగాణ-మిర్యాలగూడ

లయన్స్ డిస్ట్రిక్ట్ 320 గవర్నర్ తీగల మోహన్ రావు పిలుపుననుసరించి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో చలి తీవ్రత ఎక్కువైన నేపథ్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ సోమవారం రాత్రి 10 గంటలకు మిర్యాలగూడ బస్టాండ్ లో నిద్రించుచున్న దిక్కులేని వారికి 20 దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ తిరునగరు భార్గవ్ మాట్లాడారు.తెలంగాణ ప్రభుత్వం చలితీవ్రత గురించి ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు.స్వచ్ఛంద సంస్థలకు బీదవారికి చేయూతనివ్వాలని చేసిన విజ్ఞప్తి మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ముందుకు వచ్చి బస్టాండ్‌లో నిద్రిస్తున్న అభాగ్యులకు దుప్పట్లు పంపిణీ చేసిందన్నారు.దాతలు అయిన లయన్ ముడుంబై రామానుజాచార్యులు వారి బావ సోదరీమణి టికేఎల్ నర్సింహాచార్యులు,టీకే చూడామణిలకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్ అనంతరెడ్డి, రీజియన్‌చైర్మెన్ లయన్ మాశెట్టి శ్రీనివాస్, లయన్స్ రవీందర్‌రెడ్డి, ముక్కపాటి వెంకటేశ్వరరావు, రాంబాబు, రామారావు, కోల సైదులు, మాధవరెడ్డి, డాక్టర్ జె. రాజు, నీలా మోహన్ రావు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బడీడు పిల్లలను బడిలో చేర్పించాలి

నవతెలంగాణ-పెద్దవూర

బడీడు పిల్లలను బడిలో చేర్పించుటకు ఉపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని మండల నోడల్ అధికారి శ్రీనివాస్ తెలిపారు.సోమవారం జెడ్‌పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో చలకుర్తి, పులిచర్ల, నాగార్జునసాగర్, వెల్మగూడెం, పెద్దవూర ఉపాధ్యాయులకు నిర్వహించిన స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడారు.ఎఫ్ఎల్ఎన్ మాదిరి బోధన అభ్యసన కృత్యాలకు సంబంధించిన వీడియోలను ప్రదర్శించి చర్చించడం జరిగిందన్నారు. మండలస్థాయిలో నిర్వహించిన బోధనాభ్యసన సామగ్రిపై మూల్యాంకన అంశాల ఆధారంగా తయారుచేసిన విధానం, ఉపాధ్యాయులు వివరించే విధానం అభ్యసన ఫలితాల సాధనకు కృషి చేయాలని తెలిపారు.టీఎల్‌పీ ప్రకారం మోడల్ లెసన్ చెప్పాల్సి ఉంటుందన్నారు.6 నుండి 14 ఏండ్లలో బడీడు పిల్లలను గుర్తింపు సర్వే 2023-24 చర్చించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ఝూర్జి,హిమవంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డయాబెటిక్ శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ లయన్స్ క్లబ్ సెంటినియర్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని శివాజీనగర్ లో డయాబెటిక్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 72 మందికి పరీక్షలు చేశారు. అంతకుముందు లయన్స్ ట్రస్ట్ భవనంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మారెడి చంద్రశేఖర్ శెట్టి, కోశాధికారి కందాల వెంకటరెడ్డి, ప్రతినిధులు సూదిరెడ్డి బాబురెడ్డి, కందాల ప్రేమ్నాద్ రెడ్డి, యన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు కృషి

నవతెలంగాణ-కేతేపల్లి

రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కేతపల్లి ఎస్సై ఎం అనిల్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా ప్రమాదాల నివారణకు, కేతపల్లి మండల కేంద్రము లో 65 నంబర్ జాతీయ రహదారిపై మంగళవారం ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ అనిల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సురక్షితంగా గమ్యస్థానాలు చేరుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేతపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



అక్రమంగా రైతుల భూములను లాక్కోవద్దు

- కంపెనీ అనుమతులు రద్దు చేయాలని డిమాండ్
- రంగారెడ్డి జిల్లాలో కంపెనీకి చింతపల్లి మండలం నుంచి రహదారి ఎలా..?
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య

నవతెలంగాణ-చింతపల్లి

రైతుల భూముల నుంచి ఐఎంఆర్ ఆగ్రోవిట్ కంపెనీకి అక్రమ దారికి తహసీల్దార్ ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య డిమాండ్ చేశారు.కంపెనీ దారికి రైతులు కోల్పోయిన భూమికి నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలన్నారు.మంగళవారం చింతపల్లి మండలంలోని పోలేపల్లి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 240,224 మధ్య భూముల నందు రైతులు పలకంటి నారయ్య,పడకంటి కృష్ణయ్య, పలకంటి బక్కయ్య,పలకంటి వీరమ్మ,పడకంటి కృష్ణయ్య పడకంటి యాదయ్య మొదలైన రైతుల భూములను సందర్శించారు.అనంతరం మాట్లాడుతూ రైతుల పట్టా భూముల నుండి ఐఎమ్ఆర్ కంపెనీకి అక్రమ దారికి తహసీల్దార్,ఆర్ఐ, సర్వేయర్లు కంపెనీకి అనుకూలంగా సర్వే రిపోర్ట్ (పంచనామా) వారి దారికి అనుమతి ఇచ్చినట్లు కంపెనీ యాజమాన్యం చెబుతున్నారన్నారు. అట్టి పంచనామాను అడ్డుపెట్టుకొని రైతుల భూముల మధ్యన కంపెనీకి అక్రమంగా రోడ్డును వేస్తున్నారని రైతులు తెలియజేశారని, ఇదివరకే తహసీల్దార్ సర్వే నివేదికలో నెంబర్ 240, 224 మధ్యన నక్ష ప్రకారం ఎలాంటి కాలిబాటగానీ,ఎడ్లబండి బాట గానీ, రహదారి లేదని నివేదికను సమర్పించారని గుర్తు చేశారు.కంపెనీ యాజమాన్యానికి చట్ట విరుద్ధంగా తహసీల్దార్, ఆర్ఐ, సర్వేయర్లు కుమ్మక్కై, కంపెనీ యాజమాన్యం చూపిన ప్రలోభాలకు లొంగి రైతుల భూములగుండా దారికి అనుమతులు ఇచ్చి, పోలీసుల చేత అక్రమ కేసులు పెట్టి రైతులను ఇబ్బందులకు గురిచేస్తుండడం మానుకోవాలని హెచ్చరించారు. రైతులు పేర్కొన్న ఆరోపణలపై రెవెన్యూ అధికారులు నిజనిర్ధారణ చేసుకుని తప్పుడు సర్వే రిపోర్టుపై స్పందించి, రైతులకు, ప్రజలకు వాస్తవ విషయాలను తెలియజేసి, కంపెనీపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఒకవేళ అనుమతులు ఇచ్చినట్టయితే వెంటనే రద్దుచేయాలని తహసీల్దార్‌కు విజ్ఞప్తి చేశారు. రైతులకు న్యాయం జరగపోతే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి తమ పార్టీ ఆధ్వర్యంలో రైతుల పక్షాన తహసీల్దార్ కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు.న్యాయం జరగకపోతే కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామన్నారు. వృద్ధ రైతులను ఇబ్బంది పెడితే వారికి అండగా నిలుస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు పడకంటి నారయ్య, పడకంటి బక్కయ్య, పడకంటి వీరమ్మ, పడకంటి యాదయ్య, పడకంటి కృష్ణయ్య, పడకంటి మాదర్, బహుజన సైన్యం రాష్ట్ర కమిటీ సభ్యులు దున్నబాలకృష్ణ, నితిన్ పాల్గొన్నారు.



ఫార్మా కంపెనీ పనులను నిలిపివేయాలని ధర్నా

నవతెలంగాణ- మునుగోడు

మండలంలోని కిష్టాపురం గ్రామ రెవిన్యూ పరిధిలో సర్వే నెంబర్ 356, 357/1 లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సన్ లైట్ ఆక్టివ్ డ్రగ్ ఇంగ్రిడియంట్స్ ప్రయివేటు లిమిటెడ్ ఫార్మా కంపెనీ ఏర్పాటుకు చేపడుతున్న పనులు నిలిపివేయాలని కంపెనీకి చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజాప్రతినిధులు మంగళవారం ధర్నాకు దిగారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫార్మా కంపెనీల ఏర్పాటుకు గ్రామపంచాయతీ అనుమతులు ఇవ్వకుండా వ్యతిరేకించినప్పటికీ ప్రభుత్వం అనుమతులు జారీ చేయడం దారుణమని మండిపడ్డారు. ఫార్మా కంపెనీ ఏర్పాట్లు వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతారని, ఇట్టి నిర్మాణం పూర్తి చేసి కంపెనీ ప్రారంభం అయినట్లయితే, అక్కడ మా గ్రామానికి చెందిన రైతులు పంటపొలాలు దెబ్బతింటాయని అన్నారు . ఫార్మా కంపెనీ ఏర్పాటు చేసే చుట్టుపక్కల వాగు ప్రవహిస్తుందనీ, ఈ వాగులోని నీటిలో రసాయన కలుషితాలు చేరి కిష్టాపురం గ్రామంలోని పెద్ద చెరువులోకి చేరుతుంది,దీనివల్ల చెరువులోని మత్స్య సంపద దెబ్బతిని మత్స్యకారులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు.ఈ కంపెనీ వెదజల్లే పొగ వల్లన గాలి కాలుష్యం ఏర్పడి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందంటున్నారు. దీనివల్ల భవిష్యత్తులో గ్రామంలో నివాసం ఉండలేక గ్రామస్తులు వలస వెళ్ళే అవకాశం వున్నది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లు భీమనపల్లి సైదులు, చెరుకు కృష్ణయ్య , సర్పంచ్ లు బొజ్జ సుజాత శ్రీను, జాజుల పారిజాత సత్యనారాయణ, సర్వేల్ సర్పంచ్ బిక్షపతి, మల్లారెడ్డిగూడెం సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, గుజ్జ సర్పంచ్ మైల యాదిరెడ్డి, ఉప సర్పంచ్ ఆకుల అనిల్ ,బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు భవన శ్రీనివాస్ రెడ్డి ,దాడి శ్రీనివాస్ రెడ్డి,వివిధ గ్రామాల ప్రజలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



26న రైతుల ట్రాక్టర్ ర్యాలీ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రైతులుపండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని రైతులు వాడుకునే వ్యవసాయ పనిముట్లకు రైతులకు సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నకిరేకల్ లో ఈనెల 26న రైతుల ట్రాక్టర్ ర్యాలీ విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎస్ ఆర్ వెంకటేశ్వర్లు కోరారు .మంగళవారం స్థానిక ఆ పార్టీ ఆఫీసులో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నకిరేకల్ లో నియోజకవర్గ వ్యాప్తంగా 500 ట్రాక్టర్లతో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించనున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రైతులుపండించిన పంటకు మద్దతు ధర ఇవ్వాలని రైతులు వాడుకునే వ్యవసాయ పనిముట్లకు రైతులకు సబ్సిడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి నరసింహ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చింతపల్లి బయన్న కెవిపిఎస్ మండల కార్యదర్శి దండు రవి, ఆమనగంటి ఐలయ్య ,సోమనబోయిన సైదులు, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

నవతెలంగాణ-మిర్యాలగూడ

సీఎంఆర్ఎఫ్ పేదలకు ఊరం లాంటిదని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.మంగళవారం క్యాంపు కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులు అందజేసి మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మిర్యాలగూడ నియోజకవర్గవ్యాప్తంగా 60మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.29.09 లక్షల విలువ గల చెక్కులను అందజేసినట్టు తెలిపారు.అనారోగ్యంగా ఉన్న పేదలు మెరుగైన వైద్యం పొందేందుకు ఈ పథకం ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, నల్గొండ రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రైతు బందు సమితి సభ్యులు వీరకోటి రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గం పూడి నారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, నాయకులు అంగోతు హతిరాంనాయక్, ఎం.డి యూసుఫ్, ధీరావత్ రవితేజ, ఇరుగు వెంకటయ్య పోకల రాజు, వేములపల్లి మండల పార్టీ అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ జేర్రిపోతుల రాములు గౌడ్, పాదురి సంజీవ్ రెడ్డి, మిర్యాలగూడ మండల రైతు బంధుసమితి అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, స్థానిక కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



'కంటివెలుగు'రెండో విడతను విజయవంతం చేయాలి

కొండమల్లేపల్లి : ఈనెల 18వ తేదీ నుంచి నిర్వహించేటటువంటి కంటి వెలుగు కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ,ప్రతి గ్రామ సర్పంచ్, కార్యదర్శులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీపీ దూదిపాలరేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు వివిధ గ్రామాల సర్పంచులు,కార్యదర్శులకు ,వైద్య ఆరోగ్య సిబ్బందికి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరి సమస్యను పరిష్కరించేందుకు కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చిందన్నారు.ప్రతి గ్రామంలో కూడా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఎంపీడీవో బాలరాజు రెడ్డి, డాక్టర్ ఉషారాణి, రాజు ఆయా గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండలకేంద్రానికి చెందిన కామిశెట్టి వెంకటయ్య గత నెలలో రోడ్డు ప్రమాదంలో మరణించారు. మునుగోడు మాజీ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వెంకటయ్య కుటుంబసభ్యులను మంగళవారం పరామర్శించి వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి విషయాలను స్థానిక నేతలను అడిగి తెలుసుకున్నారు. మృతుని ఇద్దరి పిల్లలకు చెరో రూ.2 లక్షల ఆర్థికసాయం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండలనాయకులు పాల్గొన్నారు.



ఉద్యోగులకు 5వ తేదీలోపు జీతాలు చెల్లించాలి

- టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు శ్రావణ్‌కుమార్

నవతెలంగాణ-నల్లగొండ



ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతినెల ఐదో తారీకు లోపు జీతాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు ఉద్యోగ జేఏసీ జిల్లా చైర్మన్ ఎం శ్రవణ్ కుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ సరైన సమయంలో ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వడం ప్రభుత్వం యొక్క బాధ్యత అదేవిధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు అన్నింటిని, ప్రభుత్వ విధానాన్నింటిని అట్టడుగు స్థాయి వరకు ఆచరణ చేయించే వారు ఉద్యోగులు 95శాతం ఉద్యోగులకు నెల జీతం తప్ప మరొక ఆధారం లేదన్నారు. 90 శాతం మంది ఉద్యోగులకు ఇంటిలోను, పర్సనల్ లోను ఉన్నాయని జీతాలు ఆలస్య మగడంతో బ్యాంకులలో అవి చెల్లించలేక వడ్డీలు కట్టవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో బిల్స్ ఈ కుబేర్ లో పెండింగ్లో ఉన్నాయని. ఆరు నెలల పైగా జీపిఎఫ్ మెడికల్ బిల్లు పెన్షన్ బెనిఫిట్స్ లాంటివి పెండింగ్లో ఉండడం బాధాకరమన్నారు. పెరిగిన నిత్యవసర ధరలు అనుకూలంగా ఉద్యోగుల జీతాలను పెంచవలసిన అవసరం ఉన్నదని అందుకు నాలుగు డీఏలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.



ఇన్‌చార్జి డిపో మేనేజర్‌కు సన్మానం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నార్కట్‌పల్లి డిపోకు నూతనంగా వచ్చిన ఇన్చార్జి డిపో మేనేజర్ వెంకటమ్మకు మంగళవారం ప్రవేట్ బస్సుల యజమానులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. పలు సమస్యలపై వివరించారుఈ కార్యక్రమంలో డిపో పర్యవేక్షకులు నరసింహ అద్దె బస్సుల సంఘం అధ్యక్షులు యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.



యువత చేతుల్లోనే దేశభవిష్యత్

నాగార్జునసాగర్ :దేశభవిష్యత్ యువత చేతుల్లోనే ఉందని ఎమ్మెల్సీ కోటిరెడ్డి అన్నారు.భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు,క్రీడల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్రం నల్లగొండ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నాగార్జునసాగర్ హిల్‌కాలనీ యూత్ హాస్టల్‌లో నిర్వహిస్తున్న శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ కోటిరెడ్డి హాజరై మాట్లాడారు.దేశ ఉజ్వల భవిష్యత్ యువతపైనే ఆధారపడి ఉందన్నారు.యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా సేవామార్గంలో నడుచుకోవాలని కోరారు.యువత వ్యక్తిత్వ వికాస ప్రాథమిక జీవన నైపుణ్యాలపై నాయకత్వ నైపుణ్యాలపై సామాజిక అభివృద్ధి కార్యకలాపాలు, నాయకత్వం వహించడానికి దోహదపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దవూర ఎంపీపీ అనురాధ సుందర్‌రెడ్డి, తిరుమలగిరిసాగర్ ఎంపీపీ భగవాన్‌నాయక్, నందికొండ మున్సిపల్ కౌన్సిలర్లు రమావత్ మంగ్తానాయక్, నాగ శిరీష మోహన్‌నాయక్, హీరేకార్ రమేష్‌జీ, ఆదాసు నాగరాణి విక్రమ్, నిమ్మల ఇందిరాకొండయ్య, ఈర్ల రామకృష్ణ, నల్లగొండ జిల్లా నెహ్రూయువ కేంద్రం అధికారి బి.ప్రవీణ్‌సింగ్, యూత్ హాస్టల్ కేర్ టేకర్ శ్రీనివాస్‌రెడ్డి, కొండానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీఓల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అథర్ ఫర్వేజ్

నవతెలంగాణ-కట్టంగూర్



మండల పంచాయతీ అధికారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కట్టంగూర్ ఎంపీఓ మహమ్మద్ అథర్ ఫర్వేజ్ ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాదులో జరిగిన సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.గత పర్యాయం పనిచేస్తున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులను రెండోసారి ఎన్నుకున్నారు. రాష్ట్ర అధ్యక్షునిగా వరంగల్ జిల్లాకు చెందిన శేషంజన్ స్వామిని, ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ జిల్లా నుంచి అథర్ ఫర్వేజ్ ను తిరిగి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఫర్వేజ్ మాట్లాడుతూ మండల పంచాయతీ అధికారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. ఫర్వేజ్ ఎన్నిక పట్ల జిల్లా పంచాయతీ అధికారి దేప విష్ణువర్ధన్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి లక్ష్మీనారాయణ, కట్టంగూర్ ఎంపీడీవో పోరెళ్ల సునీత, పలువురు ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రమేష్

నవతెలంగాణ-కట్టంగూరు

బహుజన సాహిత్య అకాడమీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మండలంలోని ఎరసానిగూడెం గ్రామానికి చెందిన గంగాదేవి రమేష్ ముదిరాజును నియమించినట్లు ఆ సంస్థ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సాహిత్యకారులను, ఉద్యమకారులను ప్రోత్సహించేందుకు 2016 సంవత్సరంలో సంస్థను ప్రారంభించామని 27 రాష్ట్రాల్లో విస్తరించినట్లు రాధాకృష్ణ తెలిపారు. హైదరాబాదులోని సంస్థ జాతీయ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు నీరుడు కృష్ణ, కార్యాలయం విష్ణు ఉన్నారు.



పెద్ద బ్యాంకులధీటుగా సుధా బ్యాంక్ సేవలు

- సుధా బ్యాంక్ చైర్మెన్ మీలా మహాదేవ్

నవతెలంగాణ- నల్గొండ

పెద్ద బ్యాంకుల దీటుగా సుధా బ్యాంక్ ద్వారా సేవలు అందిస్తున్నామని సుధా బ్యాంక్ చైర్మన్ మీలా సహదేవ్, సీఈవో, ఎండి పెద్దిరెడ్డి గణేష్ లు అన్నారు. మంగళవారం పట్టణంలోని రెన్స్ రెస్టారెంట్ లో ఏర్పాటు చేసిన సుధా కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నల్గొండ బ్రాంచ్ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనంతరం బ్యాంకు ద్వారా అందించే యూపీఐ సేవలు గురించి తెలియజేసి దానికి సంబంధించిన బ్రోచర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డైరెక్టర్లు కే శంకర్ లాల్, శ్రావణ్ కుమార్, వేణు సంకోజ్, డిసిసిబి డిఎం అశోక్ కుమార్, వెంకట నరసయ్య, ఏ సురేష్, డాక్టర్ పుల్లారావు, నేతి రఘుపతి, పర్యావరణ కార్యకర్త మిట్టపల్లి సురేష్ గుప్తా, బ్యాంకు మేనేజర్ భీష్మాచారి, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-చండూరు

గ్రామాలభివృద్ధే ప్రభుత్వ లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని చొప్పరివారిగూడం గ్రామంలో రూ. 20 లక్షలు, గుండ్రపల్లి గ్రామంలో రూ. 50 లక్షల, చామలపల్లి గ్రామంలో రూ. 50 లక్షల సిసి రోడ్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నాలుగేండ్ల నుండి మునుగోడు నియోజకవర్గం వెనుకబడిపోయిందన్నారు. మునుగోడు ప్రజల అదృష్టా వత్తు ఉప ఎన్నిక రావడంతో సరి అయిన నిర్ణయం తీసుకొని తనని ఎమ్మెల్యేగా గెలిపించారన్నారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రస్తుతం నాలుగైదు నెలలు మునుగోడు నియోజవర్గం రూపు రేఖలు మారాపోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పల్లి కళ్యాణి, జడ్పిటిసి కర్నాటి వెంకటేశం, వైస్ ఎంపీపీ మందడి నరసింహారెడ్డి, సర్పంచులు ముడిగా ఎర్రన్న యాదవ్, చొప్పరి అనురాధ వెంకన్న, అధ్యక్షులు ముతరాజు దశరథ, కౌన్సిలర్ కోడి వెంకన్న, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.



పారిశ్రామిక యాత్రకు వెళ్లిన విద్యార్థులు

చిట్యాలటౌన్ :చిట్యాల పట్టణానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పదవ తరగతి విద్యార్థులు పారిశ్రామిక విహారయాత్రలో భాగంగా విశాఖపట్నంలోని స్టీల్ ప్లాంట్ ను కాకినాడలోని సి పోర్టును సందర్శించారు. భవిష్యత్తు కాలంలో మా విద్యార్థులు గొప్ప పారిశ్రామికవేత్తలుగా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టామని పాఠశాల ప్రిన్సిపల్ బి యాదగిరి అన్నారు.ఈ యాత్రలో మా పాఠశాల డైరెక్టర్ శ్రీధర్ బాబు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

'కంటివెలుగు'లో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 18 నుంచి ప్రారంభంకానున్న కంటివెలుగు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్యయాదవ్ అన్నారు.మంగళవారం మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కంటివెలుగు కార్యక్రమంపై అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా పని చేసి అంధత్వ నివారణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఎంపీడీఓ విజయ, డాక్టర్ ఏడి హర్షద్, సీహెచ్ఓ చరణ్ పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని ద్వారకుంట గ్రామానికి చెందిన పాశం రవి ఫొటోగ్రాఫర్ అనారోగ్యంతో కొన్ని రోజుల కింద మృతి చెందాడు. దీంతో తోటి స్నేహితుడలు వారి కుటుంబానికి మంగళవారం ఒక లక్షా 500 రూపాయలను ఆర్థికసాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.



దేవాలయాలకు పూర్వవైభవం

● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్



రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత శిథిలావస్థకు చేరిన దేవాలయాలకు నిధులు కేటాయించి వాటిని అభివృద్ధి చేసి ఆలయాలకు పూర్వవైభవం తెచ్చామని ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణంలో చెరువుకట్ట వద్ద గుట్టపై నిర్మిస్తున్న లింగమంతుల స్వామి ఆలయ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఫిబ్రవరి నెలలో జరిగే జాతర సమయం వరకు ఆలయ నిర్మాణ పనులు పూర్తిచేసి పెద్ద ఎత్తున జాతర నిర్వహించి ఆలయాన్ని ప్రారంభిస్తామన్నారు. గుట్టపైకి రూ.1.30 కోట్లతో ప్రత్యేక రోడ్డు మార్గానికి నిధులు మంజూరు చేశామన్నారు.ఆలయ నిర్మాణంలో భాగస్వాములైన దాతలను అభినందించారు.జాతరకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు చందు నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకులు వెంపటి మధుసూదన్,ఈదుల కృష్ణయ్య, కాటంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు గుండెల సూర్యనారాయణ, జ్యోతి శ్రీనివాస్‌యాదవ్, ఒంటిపులి రమా శ్రీనివాస్, షఫీ, కందుల కోటేశ్వరరావు,యాదగిరి, దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఈడీ,ఏఈ, బీఆర్ఎస్ నాయకులు సంపేట ఉపేందర్, బత్తులఉపేందర్, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

యువజన దినోత్సవం ఉత్సవాలను జయప్రదం చేయండి

● పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్

నవతెలంగాణ-సూర్యాపేట



స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని 12 వ తేదీన పాటలు, నృత్యం పోటీలు నిర్వహిస్తున్నామని పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు పోలీసు శాఖ అధ్వర్యంలో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి పోటీ రెండు కేటగిరీల్లో ఉంటుందని తెలిపారు. మొదటి కేటగిరీ 10వ తరగతి లోపు వారు, రెండవ కేటగిరీ లో10వ తరగతి పై తరగతుల వారు ఉంటారని పేర్కొన్నారు.ఉత్సాహవంతులైన విద్యార్థులు, యువత ఈ పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. పోటీల్లో పాల్గొనడానికి బుధవారం నాడు ఉదయం 9 గంటల నుండి ఎస్వీ డిగ్రి కళాశాల ఆడిటోరియంలో పేర్లు నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొనవచ్చని వివరించారు.విజయం సాధించిన వారికి బహుమతుల ప్రదానోత్సవం 12వ తేదిన ఎస్వీ డిగ్రి కళాశాల ఆడిటోరియంలో ఎస్పీ చేతుల మీదుగా అందిస్తామని పేర్కొన్నారు.

ఆరోగ్య తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-మోతె



ఆరోగ్య తెలంగాణే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి, జెడ్పీటీసీ పందిళ్ళపల్లి పుల్లారావు అన్నారు.మంగళవారం మండలపరిధిలోని మహిళా సమైక్య భవనంలో కంటి వెలుగు గురించి గ్రామ కార్యదర్శులకు, వైద్య సిబ్బందికి, ప్రజాప్రతినిధులకు కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలకు కంటివెలుగు కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈనెల 18న మండలకేంద్రంలోని అన్నారుగూడెంలో కంటివెలుగు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శంకర్‌రెడ్డి, ఈఓపీఆర్డీ హరిసింగ్‌నాయక్, వైద్యాధికారులు శివప్రసాద్, గోపి, భవాని పాల్గొన్నారు.

వ్యక్తిగత ప్రయోజనాల కోసం ఇతర మతంలోకి మారకండి

నవతెలంగాణ-చివ్వెంల



వ్యక్తిగతమైన ప్రయోజనాలను పొందేందుకు గిరిజన ప్రజలు హిందూ మతం నుండి ఇతర మతంలోకి మార్చుకోవద్దని మద్దిమడుగు ఆంజనేయస్వామి ఆలయ పీఠాధిపతి జయరాం గురుస్వామి సూచించారు. మంగళవారం మండలంలోని మున్యానాయక్ తండాలో పాదయాత్ర కొనసాగింది. గ్రామపంచాయతీ వార్డు సభ్యులు నరేష్‌నాయక్ నివాసంలో ఆతిథ్యం స్వీకరించి మాట్లాడారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోత్ బుజ్జి, గురుస్వామి చిరంజీవి, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

డీఐఓ ఆకస్మికతనిఖీ

నవతెలంగాణ-తుంగతుర్తి



సూర్యాపేట డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ కె.ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి సిలబస్‌ను త్వరగా పూర్తి చేయాలని, అదేవిధంగా అన్ని ముఖ్యమైన సబ్జెక్ట్ విషయాలు మళ్ళీ రివిజన్ చేయాలన్నారు.విద్యార్థుల ఉత్తీర్ణతశాతం పెంచాలని, సాధారణతరగతులతో పాటు ఎంసెట్ తరగతులను నిర్వహించాలని రోజువారీ అటెండెన్స్‌తో పాటు టీచింగ్ డైరీలను క్రమం తప్పకుండా రాయాలన్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ బాగా చదవాలని సబ్జెక్టులలో ఏమైనా అర్థం కానీ విషయాలు ఉంటే అధ్యాపకులను అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.పరీక్షా కాలం దగ్గర పడుతుందని,సమయాన్ని వృథా చేసుకోవద్దన్నారు.కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది నాగయ్య, పుల్లయ్య, రాజు, భగత్ సింగ్, గణేష్, రాంబాబు, మధుకర్, భూమన్న, ప్రమీల, శోభారాణి, నాగేశ్వరరావు, వసంత, చంద్రశేఖర్, చంద్రకాంత్, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సమిష్టిగా పని చేయాలి :ఎస్పీ

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

వార్షిక పోలీస్‌స్టేషన్‌లలో తనిఖీలలో భాగంగా మంగళవారం ఎస్పీ రాజేంద్రప్రసాద్ స్థానిక పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు.డీఎస్పీ నాగ భూషణం, సూర్యాపేట రూరల్ సీఐ సోమ్ నారాయణ్‌సింగ్ ఎస్పీకి స్వాగతం పలికారు. పోలీస్‌స్టేషన్ సిబ్బంది గౌరవ వందనం ఇచ్చారు. అనంతరం ఎస్పీ పోలీస్‌స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కేసులు పెండింగ్ లేకుండా చూడాలని, ఒత్తిడి లేకుండా పనిచేయాలని సూచించారు. రాష్ట్ర పోలీసు శాఖలో అమలౌతున్న సాంకేతికత, పని విభాగాలు, స్టేషన్ నిర్వహణ అంశాలను సమర్థవంతంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రజలకు సేవలు అందించడంలో, నేరాలను నివారించడంలో ముందస్తు ప్రణాళికతో పని చేయాలన్నారు..పోలీసు కిట్‌ను పరిశీలించి సిబ్బందితో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.సిబ్బంది సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీఐ సోమ్‌నారాయణ్ సింగ్, ఎస్టేట్ ఆఫీసర్ ఆర్ఐ శ్రీనివాసరావు, ఎస్ఐ యాదవేందర్, ఐటీ కోర్ ఎస్ఐ రవీందర్, ఎస్ఐ సత్యనారాయణ, ఇన్‌స్పెక్షన్ టీమ్ సిబ్బంది అంజన్‌రెడ్డి, రవి, సుమన్, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



ఫైలేరియా నివారణకు చర్యలు చేపట్టాలి

● డిప్యూటీ డీఎంహెచ్ఓ నిరంజన్

నవతెలంగాణ-మునగాల

ఫైలేరియా వ్యాధి నివారణకు దోమల వ్యాప్తిని అరికట్టాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నిరంజన్ తెలిపారు.మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం రేపాలపరిధిలోని మాధవరంలో రక్త నమూనాలను సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముందస్తుగా బోదకాలు వ్యాధి నిర్ధారణ కోసం 40 మందివైద్యసిబ్బందితో 500 మంది నుండి రక్తనమూనాలు సేకరించామన్నారు.ఈ నమూనాలను జిల్లా ఫైలేరియా లేబరేటరీకి పంపించామన్నారు.ఈ వ్యాధి మురికి నీళ్లలో పెరిగే ఆడ క్యూలెక్స్ దోమ కుట్టడం ద్వారా బోదకాలు వ్యాధి సంక్రమిస్తుందని చెప్పారు.ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు.దోమతెరలు వాడాలని, మరుగుదొడ్ల గాలి గొట్టాలకు జాలీలు అమర్చుకోవాలని సూచించారు. వైద్య సిబ్బంది ఇస్తున్న డీఈసీ మాత్రలు బాధ్యతగా ప్రతిఒక్కరూ తీసుకోవాలని తెలిపారు.బోదకాలు కలిగిన వారు ప్రతి ఆరు నెలలకోసారి 12 రోజులు, కొత్త కేసులకు ప్రతి మూడు నెలలకోసారి 12రోజుల చొప్పున డీఈసీ,ఆల్బెండజోల్ మాత్రలు మింగాలని తెలిపారు.ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర-నష్టం వాటిల్లుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వైష్ణవి, సర్పంచ్ విజయలక్ష్మీ శ్యాంసుందర్‌రెడ్డి,జిల్లా ఉపమలేరియా అధికారి షాబుద్దీన్, సబ్ యూనిట్ ఆఫీసర్ అంజయ్య, సూపర్వైజర్లు వినోద, శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్లు రమేష్, శ్రీనివాస్‌రెడ్డి,హెల్త్ అసిస్టెంట్లు లింగం రామకృష్ణ, లింగయ్య మధుకర్, సురేష్, ఏఎన్ఎంలు శాంతమ్మ, లలిత, పద్మ, నర్సమ్మ, నాగమణి, సుచరిత, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



నీరాకు వేదామృతం పేరు పెడితే వేదాలను కించపరిచినట్టా?

● కల్లుగీత కార్మికసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

స్వచ్ఛమైన ప్రకృతి పానీయం నీరాకు వేదామృతం పేరు పెడితే వేదాలను కించపరిచినట్టు ఎలా అవుతుందని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు ప్రశ్నించారు.మంగళవారం స్థానిక ఎంవీఎన్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరా కేఫ్ త్వరలో ప్రారంభం కానుందని తెలిపారు.ప్రకృతిసిద్ధంగా తాటి,ఈత చెట్ల నుండి సూర్యరశ్మి రాకముందే తీసే స్వచ్ఛమైన పానీయం నీరా అన్నారు.దీనిని బాటిల్స్‌లో, ప్యాకెట్లలో నింపి వినియోగదారులకు అందజేస్తారని చెప్పారు.ఈ నీరాకు ప్రభుత్వం వేదామృతం అనే పేరు పెట్టిందన్నారు.బ్రాహ్మణసంఘాలు ఈ పేరు తొలగించాలనడం అవివేకమన్నారు.దీనివలన వారికి వచ్చిన ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు.పురాణాలలో సురులు సేవించిన పానీయం కాబట్టి సురాపానకం అన్నారని తెలిపారు.వేదాలను రచించింది తాటి కమ్మల మీదనే నని చరిత్రను మనకు తెలియజేసిందని వివరించారు.చెట్లనుండి వచ్చే పానీయానికి వేదామృతం అని పెడితే తప్పేమిటని పేర్కొన్నారు.దేవుళ్ళ పేరుతో లిక్కర్ షాపులు ఉన్నాయని, వాటిలో శ్రీ వెంకటేశ్వర బార్, సాయి బార్, శ్రీరామబార్ అని పేర్లు పెట్టుకుంటారని, వాటికి పూజలు చేసేది కూడా బ్రాహ్మణులేనన్నారు.వాటి మీద లేని అభ్యంతరం నీరాపై ఎందుకని ప్రశ్నించారు.ప్రతిదానిని రాద్ధాంతం చేయడం వీరికి పరిపాటిగా మారిందన్నారు.ఇలాంటి తలతిక్క మాటలు మాట్లాడితే గీత కార్మికుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్గూరి గోవింద్, రాష్ట్ర కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, గుణగంటి కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ ఇస్తారు, నోముల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



22 కిలోల గంజాయి పట్టివేత

● ఐదుగురి అరెస్టు

● వివరాలు వెల్లడించిన ఎస్పీ రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట

అక్రమంగా తరలిస్తున్న 22 కిలోల గంజాయిని పోలీసులు పట్టుకున్న సంఘటన హుజూర్‌నగర్, గరిడేపల్లి, నడిగూడెం పోలీస్‌స్టేషన్‌లలో మంగళవారం చోటు చేసుకుంది.ఈ ఘటనలో ఐదుగురి నిందితులను పోలీసులు అరెస్టు చేశారు.వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాజేంద్రప్రసాద్ వెల్లడించారు.హైదరాబాద్ కు చెందిన ఠాకూర్ నిఖిల్ సింగ్, సారగండ్ల మహేష్, రోహన్ రాజ్‌పుట్, కాలు తివారి నలుగురు కలిసి జల్సాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని అరకు పరిసర ప్రాంతాల్లో గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తరలిస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. ఈనెల 5న జూమ్‌లో క్యాబ్ బుక్ చేసుకొని 20 కేజీల గంజాయి కొనుగోలు చేసి హైదరాబాద్ తరలించాల్సి ఉండగా పోలీసుల చెకింగ్‌లకు భయపడి నాలుగు రోజుల పాటు అరకులో లాడ్జి తీసుకొని ఉన్నారు.ఈ నెల 9న కొనుగోలు చేసిన గంజాయిని తీసుకొని హైదరాబాద్ వెళ్లాల్సి ఉండగా రోహన్ రాజ్ పుట్, కాలు తివారీ బస్సులో హైదరాబాద్ చేరుకోగా గంజాయిని తీసుకొని హుజుర్‌నగర్ మీదుగా హైదరాబాద్ వెళ్తున్న ఠాకూర్ నిఖిల్‌సింగ్, సారగండ్ల మహేష్ పోలీసులు చెకింగ్ చేస్తుండడంతో హుజూర్‌నగర్ పీఎస్‌పరిధిలో మంగళవారం పట్టుపడ్డారు. వీరి నుండి 20 కేజీల గంజాయి, టాటా పంచ్ కారు, 2 సెల్‌ఫోన్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నడిగూడెం పీఎస్‌కు సంబంధించిన కేసులో ఏపీకి చెందిన విజయ్‌కుమార్, బంగారురాజు హైదరాబాద్‌లో హాస్టళ్లలో ఉంటూ ప్రయివేట్ జాబ్ చేస్తున్నారు.స్నేహితులతో కలిసి గంజాయి తాగే అలవాటు ఉండగా వచ్చిన జీతాలు సరి పోకపోవడంతో వైజాగ్ నుండి మూడు నెలలకోసారి తక్కువ ధరకు గంజాయినికొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముకొంటూ జల్సాలకు అలవాటు పడ్డారు.ఈ క్రమంలో 1.50కేజీల గంజాయిని కొనుగోలు చేసి హైదరాబాద్ వస్తుండగా నడిగూడెం వద్ద పోలీసుల తనిఖీలలో పట్టుబడ్డారు. గరిడేపల్లి పీఎస్‌కు చెందిన కేసులో నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం బొల్లారం గ్రామనికి చెందిన పురం గణేష్ పారా మెడికల్ చదువును మధ్యలోనే ఆపేసి కూలి పనులు చేస్తూ గంజాయికీ అలవాటు పడ్డాడు.దాచేపల్లి వద్ద గుర్తు తెలియని వ్యక్తుల వద్ద 800 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసి గరిడే పల్లిలో తిరుగుతుండగా పోలీసులు అనుమానంతో అదుపులోకి తీసుకొని గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న మొత్తం గంజాయి విలువ రూ.5లక్షలు ఉంటుంది.గంజాయిని పట్టుకున్న పోలీస్‌సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేశారు.ఈ సమావేశంలో కోదాడ డీఎస్పీ వెంకటేశ్వర్లు, మునగాల సీఐ ఆంజనేయులు, హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి,ఎస్సైలు ఏడుకొండలు, వెంకట్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో చిన్నారి కావేరికి ఆర్థికసాయం



నవతెలంగాణ-నేరేడుచర్ల

గత డిసెంబర్ 4న నేరేడుచర్ల పట్టణ శివారులో జరిగిన ఘోర రోడ్డుప్రమాదంలో తండ్రిని,తమ్ముని కోల్పోయి తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇటీవలే ఇంటికి వచ్చిన చిన్నారి కావేరిని ఆదుకోవాలని టీఎస్‌యూటీఎఫ్ పిలుపు మేరకు ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేకరించిన రూ.1.25 లక్షల ఆర్థికసాయాన్ని మంగళవారం నల్లగొండ,ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చేతుల మీదుగా కావేరి తల్లి కల్యాణికి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ చిన్నారి కావేరి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నది.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి రూ.1.50లక్షలను ఇప్పటికే అందించిన విషయం విదితమేనన్నారు. తర్వాత కూడా తమకు తోచిన సాయం చేస్తామని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా నాయకత్వం హామీ ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎన్.సోమయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్, మున్సిపల్ చైర్మెన్ సీహెచ్.జయబాబు,8వ,వార్డు కౌన్సిలర్ కె.సరిత, జిల్లా కార్యదర్శి ఆర్.రవీందర్, జిల్లా అడహక్ కమిటీ కన్వీనర్ ఎస్.సాంబయ్య, నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్షులు వై.కృష్ణయ్య, ప్రధానకార్యదర్శి బి.అక్కయ్య, పాలకీడు మండల శాఖ అధ్యక్షులు ఆర్. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కె.వీరయ్య, గడేపల్లి మండల శాఖ అధ్యక్షులు సైదిరెడ్డి,ప్రధాన కార్యదర్శి బి.కోటేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు ఎన్.నర్సింహారావు, కె.వెంకటేశ్వర్‌రావు, బి. వెంకటనర్సయ్య, సీహెచ్.వెంకటేశ్వరరావు, ఎండి రషీద్‌ఖాన్, నాగార్జున, మాధవి, అన్నపూర్ణ,కల్పన,నవీన్, బి.వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-తుంగతుర్తి

ఈనెల 13,14వతేదీలలో హైదరాబాదులో నిర్వహి ంచనున్న టీఎస్‌యూటీఎఫ్ ఐదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం మండల అ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి మల్లెపాక రవీందర్,వేము రవీందర్‌రెడ్డి కోరారు. మండలకేంద్రంలోని మండల వనరులకేంద్రంలో మహాసభల పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మహాసభలలో తెలంగాణ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,కేరళ ఎమ్మెల్యే శైలజ,ప్రొఫెసర్ నాగేశ్వర్,మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్య, ఎమ్మెల్సీ అల్గుబెల్లినర్సిరెడ్డి పాల్గొంటా రన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అనేక దఫాలుగా పోరాడింది టీఎస్‌యూటీఎఫ్ అన్నారు.317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, పదోన్నతులు బదిలీలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి రమేష్,జిల్లా కార్యదర్శివెలుగు రమేష్ సభ్యులు నాగరాజు, శ్రీనివాస్,భాస్కర్, ఎల్లయ్య, గురువయ్య పాల్గొన్నారు.



పెన్‌పహాడ్‌లో...



తుంగతుర్తిలో...

పెన్‌పహాడ్ : టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు సీహెచ్.రాములు పిలుపునిచ్చారు.మండలకేంద్రంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు బానోతు రాంజీ చేతుల మీదుగా రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్క రించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగా సమస్యల బలోపేతం దిశగా నిర్వహించే రాష్ట్ర 5వ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.ఈనెల 13, 14వ తేదీలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించే మన్నెగూడ సాగర్ రోడ్డులోని బీఎంఎస్ శారద కన్వెన్షన్‌హాల్‌లో మహాసభలు ఘనంగా జరుగుతాయని రెండు రోజులపాటు జరిగే ఈ కార్యక్రమాల్లో ఉపాధ్యా యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మైలారపు వెంకన్న, మండల ప్రధానకార్యదర్శి బండ్ల రమేష్, కొందమీది గోపి, విజయ, కృష్ణయ్య, రామకృష్ణ, కృష్ణప్రసాద్, కరుణశ్రీ, రఫియ భేగంపాల్గొన్నారు.



సూర్యాపేటలో మెడికల్ కాలేజీ ఏర్పాటు గొప్ప విషయం

● ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాకేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయడం గొప్ప విషయమని ఉద్యోగ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు.మంగళవారం జిల్లాకేంద్రంలోని తెలంగాణ పౌర స్పందన వేదిక జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాల నిర్మాణపనులను ఆయన పరిశీలించి మాట్లాడారు.మెడికల్ కళాశాల ఏర్పాటు చేసి మూడేండ్లవుతుందన్నారు.ఇంకా రెండేండ్లైతే మొదటి బ్యాచ్ జూనియర్ డాక్టర్లుగా బయటకు వచ్చి సేవలందిస్తారన్నారు.మెడికల్ కళాశాలలో విద్యార్థులకు కార్పొరేట్ కళాశాలను కన్న ఎక్కువగా వసతులు ఉన్నాయని తెలిపారు.ఇక్కడ కళాశాలను ఏర్పాటు చేయడం ద్వారా జనగాం, నల్లగొండ,సూర్యాపేట జిల్లాల విద్యార్థులు ఇక్కడ చదువుకోవడానికి అనువుగా ఉంటుందని తెలిపారు.ఉచిత వైద్యాన్ని అందించే కేంద్రంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రభుత్వమే ఉచిత విద్య వైద్యం అందించాలని, దాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మౌలిక వసతుల కోసం ఇంకా ఏమైనా తక్కువైతే తెలంగాణ పౌరస్పందన వేదిక కృషి చేస్తుందన్నారు.నేడు కార్పొరేట్ హాస్పిటల్ గాని, కార్పొరేట్ స్కూల్ గాని వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నాయని పేర్కొన్నారు.కాబట్టి ప్రభుత్వ విద్య, వైద్య రంగాన్ని విద్యార్థులు ఉపయోగించుకొని మంచిపౌరులుగా, మంచి డాక్టర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారదను కలిసి విద్యార్థుల ఎడ్యుకేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పౌరస్పందన వేదిక జిల్లా అధ్యక్షులు ఆర్.ధనమూర్తి, జిల్లా ఉపాధ్యక్షురాలు కేవీ మంగ, జిల్లా ఉపాధ్యక్షురాలు అరుణజ్యోతి, ఝాన్సీరాణి, జిల్లా గౌరవ సలహాదారులు వీరబాబు, వెంకటరమణ, సుధాకర్ పాల్గొన్నారు.



వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహ్మద్‌పై బదిలీ చేయాలని వినతి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌నగర్ వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహ్మద్‌ను వెంటనే బదిలీ చేయడంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కమలాకర్‌కు వక్ఫ్‌బోర్డు నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా మైనార్టీ సంఘం రాష్ట్ర నాయకులు ఎండి అజీజ్ పాషా మాట్లాడారు. వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహ్మద్‌కు హుజూర్‌నగర్ మసీదులో ఉన్న సమస్యల గురించి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు.మసీదు ముందు ఉన్న దుకాణాల సముదాయానికి వచ్చే కిరాయి విషయం గురించి మసీదులో డిస్‌ప్లే మీద ఉంచాలని కోరినప్పటికీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు.మసీదు కమిటీలో పనిచేసే ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.మసీదులో మైకులు సక్రమంగా పనిచేయడం లేదని చెప్పినా కొత్త మైకులు ఇప్పించడం లేదన్నారు.మసీదు కమిటీ గురించి ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదన్నారు.కిరాయిలు మాత్రం వసూలు చేసుకుని పోతున్నాడని ఆరోపించారు.ఏ దుకాణానికి ఎంత కిరాయి వసూలు చేస్తున్నాడనే విషయం తెలియడం లేదన్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఇతని పనితీరుపై విచారణ జరిపి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఎండి గౌస్, ఎస్‌కే మజీద్, ముస్తఫా, అల్లావుద్దీన్, ఎస్‌కె.దస్తగిరి, భాషా, ఎస్‌కె.మేరమోయిన్, మౌలాలి మాక్స్ ఉన్నారు.



పరామర్శ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ఇటీవల కాలుకు శస్త్ర చికిత్స చేయించుకున్న మాజీ మంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు రాంరెడ్డి దామోదర్‌రెడ్డిని మండలపరిధిలోని నారాయణగూడెం, అనంతారం గ్రామ శాఖ అధ్యక్షులు నారాయణ ప్రవీణ్‌రెడ్డి, గజ్జల సైదిరెడ్డిలు మంగళవారం హైదరాబాద్‌లోని దామోదర్‌రెడ్డి స్వగృహం వద్ద పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

డిగ్రీ కాలేజీ, బస్ డిపో కోసం సీఎంకు పోస్ట్ కార్డులు

నవతెలంగాణ- మోత్కూర్

మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల , ఆర్టీసీ బస్ డిపో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 400 మంది విద్యార్థులతో సీఎం కేసీఆర్ కు పోస్ట్ కార్డులు రాశారు. ఈ కార్యక్రమంలో ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ , జిల్లా నాయకులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు నిలిగొండ మత్స్య గిరి, నాయకులు బంధారపు పవన్, జి. మహేష్ , కడమంచి కార్తీక్, కొత్త శ్రవణ్, వీరేశం, శేఖర్, మానస, తేజశ్రీ, స్వాతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - భువనగిరి

పట్టణ 23వ వార్డు ఇందిరానగర్ లో రిటైర్డ్ మున్సిపల్ పారిశుద్ధ కార్మికురాలు బట్యారి బాలపోచమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. ఆమె దహన సంస్కారాల కోసం స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ బాలపోచమ్మ మంగళవారం కూతురు ఇందిరాకు ఆర్థిక సాయం అందజేశారు. ఈకార్యక్రమంలో వార్డు నాయకులు ఐలాపురం బాబు కొండమడుగు రాము, రాణి, మల్లమ్మ, నరసమ్మ కలమ్మ, పుష్ప బిక్షపతి, శివ, సాయి, క్రాంతి పాల్గొన్నారు.



ఆపరేషన్ స్మైల్‌లో ...
అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేయాలి

- కలెక్టర్ పమేలా సత్పతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో అన్ని శాఖలూ సమన్వయంతో పనిచేసి తప్పిపోయిన, పారిపోయిన, నిరాదరణకు గురైన బాలలను గుర్తించి పునరావాస చర్యలు తీసుకోవాలని _ కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు. మంగళవారం కాన్ఫరెన్స్ హాలులో పోలీసు, రెవిన్యూ, చైల్డ్ లైన్, సీడీపీఓ, కార్మిక శాఖ, విద్యాశాఖ, బాలల పరిరక్షణ అధికారులతో ఈ నెల1 నుండి 31 వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని సమీక్షించారు. భువనగిరి, యాదగిరిగుట్ట, చౌటుప్పల్ లలో పోలీసులు, అధికారులతో కూడిన టీములు ఇటుక బట్టీలు, హోటల్స్, డాబాలు, పరిశ్రమలలో బాల కార్మికులను, భిక్షాటన చేసే బాలలను గుర్తించి రక్షణ చర్యలు తీసుకోవాలని, అధికారులు సమన్వయంతో 18ఏండ్ల లోపు గుర్తించిన బాలలకు పునరావాసం కల్పించడం, తల్లిదండ్రులకు అప్పగించడం, వారి వయస్సుకు తగిన పాఠశాలల్లో చేర్పించడం చేయాలని అన్నారు. బాల్య వివాహాలకు గురైనవారు, అక్రమ రవాణాకు, అక్రమ దత్తతకు గురైన వారిని గుర్తించి రక్షించడం కోసం ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. వెట్టి చాకిరిలో మగ్గిన బాలలను గుర్తించి వారి విముక్తికి చర్యలు తీసుకోవాలన్నారు. తప్పిపోయిన బాలలను దర్పణ్ పోర్టల్లో నమోదు చేసి గుర్తించాలన్నారు. బాలల సంరక్షణ కోసం టోల్ ఫ్రీ నెంబరు 1098 పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్మెన్ బండారు జయశ్రీ, జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి కృష్ణవేణి, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ఎస్‌సి అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా లేబర్ ఆఫీసర్ మొహిజుద్దీన్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, డాక్టర్ వినోద్, యాదగిరిగుట్ట సబ్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, యాదగిరిగుట్ట సబ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, చౌటుప్పల్ సబ్ ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్, జిల్లా బాలల రక్షణ అధికారి సైదులు, బాల రక్షక్ భవన్ కోఆర్డినేటరు చందన పాల్గొన్నారు.



ఎమ్మెల్యే, ఎంపీపీ కక్షపూరిత చర్యలు సరికావు

- ప్రజా ప్రతినిధుల పట్ల రాజకీయ వివక్ష తగదు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ -రామన్నపేట

రామన్నపేట మండల ఎంపీటీసీలకు నిధులు కేటాయించే విషయంలో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రోద్బలంతో స్థానిక ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి కక్షపూరితంగా వ్యవహరించడం సరికాదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షపార్టీల ఎంపీటీసీలకు నిధులు కేటాయించకపోవడాన్ని నిరసిస్తూ ఎంపీటీసీలకు మద్దతుగా మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆ పార్టీ కార్యకర్తలు, నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి రాలేదన్నారు. అధికార పార్టీ ఎంపీటీసీలకు నిధులు కేటాయించి, ప్రతిపక్ష పార్టీల ఎంపీటీసీలకు నిధులు ఇవ్వకపోవడం ఏంటని ఆయన ప్రశ్నించారు. గత సంవత్సరంలో వచ్చిన రూ.26 లక్షలను అధికార పార్టీ ఎంపీటీసీలకే కేటాయించి వారి గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించారన్నారు. మిగతా గ్రామాల ఎంపీటీసీలు నిధులు లేక గ్రామాలభివృద్ధికి నోచుకోలేక ఓట్లేసి గెలిపించిన జనం అడిగితే సమాధానం చెప్పలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల వ్యాప్త ప్రజా సమస్యలు పరిష్కరించాలని, మండలంలోని రామన్నపేట నుండి కక్కిరేణి వరకు బీటీ రోడ్డు అస్తవ్యస్తంగా తయారై గ్రామీణ ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బీటీ రోడ్డు మరమ్మతులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక ఎంపీడీవో జలంధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ జిల్లా కమిటి సభ్యులు జెల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మండల కార్యదర్శివర్గ సభ్యులు బోయిని ఆనంద్, కూరెళ్ల నరసింహ చారి, బల్గూరి అంజయ్య, గన్నెబోయిన విజయభాస్కర్, ఎండి రషీద్, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, బావాండ్లపల్లి బాలరాజు, అంబటి మల్లారెడ్డి, నగేష్, బండ జగన్మోహన్ రెడ్డి, కొమ్ము అంజయ్య, ముకుంద, తదితరులు పాల్గొన్నారు.



సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి

- సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం

నవతెలంగాణ-తుర్కపల్లి

జనవరి18 నుండి22 వరకు బెంగుళూరు లో జరుగుతున్న సీఐటీయూ 17 వ ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం కార్మికులకు పిలుపునిచ్చారు.మంగళవారం సీఐటీయూ ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తుర్కపల్లి మండల కేంద్రంలో భవన నిర్మాణ,ట్రాన్స్ పోర్ట్ రంగాల అద్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి కార్పొరేట్ కంపెనీలకు అనుకులంగా కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని విమర్శించారు.. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, మండల కన్వీనర్ తూటి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షులు కొక్కొండ లింగయ్య, మహిళ సంఘం అధ్యక్షులు ఆవుల కళమ్మ, నాయకులు గడ్డమీది నరసింహ బొల్లారం యాదగిరి, కొక్కొండ బాలనర్సయ్య,తలారి యాదగిరి బర్ల క్రిష్ణ,కసరబోయిన గోపాల్ తదితరులు పాల్గొన్నారు.


తుర్కపల్లి


భువనగిరిరూరల్

భువనగిరి : సీఐటీయూ అఖిల భారత 17 వ మహాసభలను పురస్కరించుకొని భువనగిరి జిల్లా ఆఫీస్ ముందు జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం జెండా ఎగురేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి మాట్లాడుతూ ఈనెల 18 నుండి 22 వరకు సిఐటియు అఖిల భారత 17 వ మహాసభలు జరుగనున్న సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా వ్యాపితంగా సీఐటీయూజెండాలు ఎగురవేశామని తెలిపారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతరేక విధానాలను ప్రతిఘటించడానికి మహాసభల్లో తగిన కార్యాచరణ రూపొందించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య పాలడుగు రవి, గిరి, బబ్లూదాస్, మిథున్ దాస్, బిపుల్ దాస్, సనాతన్ దాస్ పాల్గొన్నారు.


భువనగిరి


యాదగిరిటుట్ట

భువనగిరిరూరల్ : ఈనెల 18 నుండి 22 వరకు బెంగళూరులో జరిగే సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలు జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి పాండు కోరారు. మంగళవారం పట్టణ మండల పరిధిలో ఉన్న హమాలీ మున్సిపల్ కంపెనీ యూనియన్ జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేస్తూ యాజమాన్యాలకు కార్మికులను బానిసలుగా చేయడానికి చూస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ, హమాలీ వర్కర్స్ యూనియన్ నాయకులు నర్సింహ, ఎల్లయ్య, బిక్షపతి, వర్కర్స్ అండ్ యూనియన్ నాయకులు రాజయ్య, వెంకటేశం, నరసింహ లక్ష్మీనారాయణ ,శాంతమ్మ వరమ్మ శ్యామల పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : బెంగళూరులో జరగనున్న సీఐటీయూ మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి దోనూరు నర్సిరెడ్డి కోరారు. మహాసభల విజయవంతాన్ని కాంక్షిస్తూ మంగళవారం మండల కేంద్రంలో సీఐటీయూ జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.నిరంతరం కార్మిక సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న సీఐటీయూ మహాసభలకు కార్మికులు అత్యధికంగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పిట్ట రాములు,జి శ్రీనివాసచారి, కొంగరి మారయ్య,దోసర్ల ఆంజనేయులు, సిరగోని మారయ్య, సుక్క శ్రీను, ఉప్పలపల్లి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : కార్మిక పోరాటాల సారధి సీఐటీయూ అని ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బోడ భాగ్య అన్నారు. ఆ సంఘం అఖిల భారత 17వ మహాసభలు బెంగులూరులో జరుగుతున్న సందర్భంగా దేశవ్యాప్తంగా ఫ్లాగ్ డే ను పురస్కరించుకొని మండల కేంద్రంలో మంగళవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరంతరం కార్మికులు కష్టజీవుల పక్షాన నిలబడి పోరాటం చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, గ్రామ పంచాయతీ వర్కర్స్ యునియన్ మండల అధ్యక్షులు నకిరెకంటి రాము, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు వంగాల మారయ్య, రాసాల రమేష్, భూడిద భిక్షం, నకిరెకంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.


సంస్థాన్‌నారాయణపురం

మోత్కూర్:ఐక్య పోరాటాలతోనే కార్మికులు తమ హక్కులను సాధించుకోవచ్చని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కూరెళ్ల రాములు అన్నారు. బెంగళూరులో ఈనెల 18 నుంచి 23 వరకు జరిగే సీఐటీయూ 17వ ఆలిండియా మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ సీఐటీయూ ఫ్లాగ్ డే లో భాగంగా మంగళవారం మోత్కూర్ లో భవన నిర్మాణ, హమాలీ, లారీ డ్రైవర్, మిల్ డ్రైవర్, తోపుడుబండ్ల కార్మికులు కార్మిక జెండాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్ల హక్కుల పరిరక్షణ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సామ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కన్వీనర్ కూరెళ్ల నర్సింహ, నిర్మాణ రంగం పట్టణ గౌరవాధ్యక్షుడు రాంపాక పాపయ్య, అధ్యక్షుడు ఎస్కే శ్రీను, కందుకూరి నర్సింహ, ఎండి.లతీఫ్, కూరెళ్ల శ్రీశైలం, కర్నాటి రవి, దాసరి నర్సింహ, కూరెళ్ల కృష్ణ, హమాలి కార్మికులు సోమయ్య , దొంగరి బిక్షం, దశరథ, ముత్తయ్య, మిల్ డ్రైవర్ కార్మికులు సామ వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు

యాదగిరిగుట్ట : జనవరి 18 నుండి 22 వరకు బెంగుళూరు లో జరుగుతున్న సీఐటీయూ17 వ ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల కన్వీనర్ సుబ్బూరు సత్యనారాయణ కోరారు. మంగళవారం పట్టణ కేంద్రంలో కొబ్బరికాయ హమాలిల,చిన్నకందుకూరులో హామాలి సంఘాల అద్వర్యంలో జెండా ఆవిష్కరించారు.కొబ్బరికాయ హమాలీ సంఘం జెండాను టౌన్ కన్వీనర్ కంబాల స్వామి,చిన్న కందుకూరు యూనియన్ జెండాను బీరయ్య ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు బబ్బూరి పోశెట్టి,నాయకులు వెంకటేష్,నగేష్, ఎర్ర ఆనంద్ ,సుబ్బూరు శ్రీను, పర్వతాలు, రవితదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక స్థలాన్ని కాపాడాలి

నవతెలంగాణ - భువనగిరి

పట్టణంలోని తాత నగర్‌లోని గంగ పుత్రలశ్మశాన వాటికను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి మంగళవారం గంగపుత్రుల సంఘం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమం లో సంఘం కన్వీనర్ ఎంకర్ల సుదర్శన్.కమిటీ సభ్యులు.శీలం లక్ష్మణ్. పబ్బ ఆగులు. నర్ల కుమార్.శంకర్.పూస చంద్రయ్య.పూస నాగ రాజు. బాలరాజు పాల్గొన్నారు.

సబ్సిడీ బియ్యంను కొనసాగించాలి

- కేజీ బియ్యం తగ్గింపు నిర్ణయాన్ని వెనుక తీసుకోవాలి
- వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి
- కొండమడుగు నర్సింహ.

నవతెలంగాణ - భువనగిరి

సబ్సిడీ బియ్యంను యథావిధిగా కొనసాగించి, కేజీ బియ్యం తగ్గింపు నిర్ణయాన్ని వెంటనే వెనుక్కు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ వెంకటరెడ్డికి వినతి పత్రం అందజేశారు. జనవరి నెలలో కేవలం ఐదు కిలోలు మాత్రమే ఇస్తామని రాష్ట్ర ప్రభుత్వాలకు సబ్సిడీ కింద ఇచ్చే బియ్యం ఇవ్వబోమని చెప్పడంతో నేటికీ పది రోజులు గడుస్తున్నా పండగ పూట పేదలకు రేషన్ బియ్యం ఇవ్వకపోవడం చాలా దారుణమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తమ నిర్ణయాన్ని ప్రకటించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 10 కిలోల బియ్యం ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పల్లెర్ల అంజయ్య జిల్లా కమిటీ సభ్యులు సిల్వెర్ ఎల్లయ్య మండల నాయకులు పల్లపు సోములు గుండె గోపాలు, పిట్టల కిష్టయ్య, బబ్బురి వెంకటేష్, బి. కిషన్, కే. అశోక్, పాల్గొన్నారు.


భువనగిరి


సంస్థాన్‌నారాయణపురం

రామన్నపేట: కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ బియ్యం ఎత్తివేసే నిర్ణయం తీసుకోవడం సరైనది కాదని వ్యవసాయ కార్మిక సంఘల్ల రాష్ట్ర కమిటీ సభ్యులు జల్లేల పెంటయ్య అన్నారు. సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం తహసిల్దార్ ఆంజనేయులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా నుండి ఉచిత బియ్యం పంపిణీ చేస్తున్న, బీజేపీ ప్రభుత్వం సబ్సిడీ ఎందుకు ఎత్తేస్తుందని ఆయన ప్రశ్నించారు. సబ్సిడీ ఎత్తేయడం వల్ల రాష్ట్రంలో 85 లక్షల కుటుంబాలపై భారం పడనుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు పిట్టల శ్రీను, కొమ్ము అంజయ్య, వేముల సైదులు, ఆవనగంటి నగేష్, బల్గూరి అంజయ్య, మేడి ముకుందం, శానగొండ వెంకటేశ్వర్లు, ఏబూషి రవి, దోమలపల్లి నర్సింహ్మ, గూని యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


రామన్నపేట

ఆలేరుటౌన్ : రాజ్యాంగ హక్కులను బీజేపీ ప్రభుత్వం కాలరాస్తోందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ అన్నారు. బీజేపీ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబ్ల్యూటీవో ,ఐఎంఎఫ్ ప్రపంచ బ్యాంకు షరతులను మోడీ ప్రభుత్వం యధావిధిగా అమలు చేస్తుందని దుయ్యబట్టారు.కేరళ వామపక్షం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 17 నిత్యావసర సరుకులను కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మకంటి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు సిరిగిరి సారయ్య, గొల్లపల్లి ప్రసాద్, లక్కాకుల కనకమ్మ ఎలగందుల సరోజ,కోల రాజమ్మ ,పుట్టల సంతోష తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : రేషన్ దుకాణాల ద్వారా పేదలకు ఇచ్చే బియ్యాన్ని రద్దు చేయొద్దని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ఉచితబియ్యం, సబ్సిడీ బియ్యం పంపిణీ తగ్గించాలని నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు దోనూరినర్సిరెడ్డి, వ్యకాస జిల్లాసహాయకార్యదర్శి గుంటోజు శ్రీనివాసాచారి జిల్లా కమిటీ సభ్యులు పిట్ట రాములు,కుక్కల అంజయ్య,డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పలపల్లి బాలకృష్ణ,కొంగరి మారయ్య,సుధాకర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.


ఆలేరుటౌన్

వలిగొండ : రేషన్ బియ్యంలో ఇస్తున్న సబ్సిడీని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం కోత విధించడాన్ని వ్యతిరేకిస్తూ తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక తహసీల్దార్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విధించిన ఈ కొతవల్ల ఆహార భద్రత పై తీవ్రమైన ప్రభావం పడనుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కల్కూరి రామచందర్, జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి మండల ఉపాధ్యక్షులు కలుకూరి ముత్యాలు, మండల కమిటీ సభ్యులు గణేష్,ఏనుగు సాయి రెడ్డి, నరసింహ, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు .


వలిగొండ

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని పెంచికల్ పహాడ్ గ్రామానికి చెందిన గోపి క్రాంతి కుమార్‌కు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన 60 వేల సీఎంరిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు చిలువేరు యేసు, గ్రామ శాఖ అధ్యక్షులు గోపి న ర సిం హ , బీఆర్‌ఎస్‌యువజన విభాగం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిలువేరు మధు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతు కన్వీనర్ బాల్దా రవి, వార్డు నెంబర్ సిలివేరు బిక్షపతి, గోపి మల్లేష్, సిలివేరు స్వామి, సిలివేరు నాగులు, సిలివేరు బిక్షపతి, చాట్ల ఎల్లయ్య, చాట్ల బిక్షపతి, గోపి రాజయ్య పాల్గొన్నారు.



పంతంగిలో ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ - చౌటుప్పల్‌రూరల్

మండలంలోని పంతంగి గ్రామంలో దివిస్ లేబోరేటరిస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి రైతులకు మందులు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాతరాజు సత్యం మాట్లాడుతూ పరిశ్రమ యాజమాన్యం గ్రామాభ్యిద్ధికి ఎనలేని సహకారం అందిస్తుందని తెలిపారు.గ్రామంలో సీసీ రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, ఓవర్ హెడ్ టాంక్ లు నిర్మించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్య అధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, దివిస్ ప్రతినిధి వల్లూరి వెంకట రాజు, సాయికృష్ణ,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



12న కంటి వెలుగు పై మండల స్థాయి అవగాహన

నవతెలంగాణ -భువనగిరిరూరల్

కంటి వెలుగు కార్యక్రమం పై మండల స్థాయి అవగాహనా సదస్సు ఈ నెల 12వ తేదీన ఉదయం 11 గంటలకు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్న భువనగిరి ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాగిరెడ్డిపల్లిలో నర్సరీ పనులను, ఎర్రంబెల్లి గ్రామంలో తెలంగాణ క్రీడా ప్రాంగణం ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు ఆరోగ్యశాఖ సిబ్బంది, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సకాలంలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శి దాసరి పద్మారెడ్డి, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

గీతకార్మికునికి తీవ్రగాయాలు

నవతెలంగాణ -వలిగొండ రూరల్

తాటిచెట్టుపై నుండి గీతకార్మికుడు పడడంతో గాయాలైన సంఘటన మంగళవారం మండలంలోని ఎం తుర్కపల్లిలో జరిగింది. మంగళవారం గీతాకార్మికుడు పలుసం శ్రీను కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కాడు. ప్రమాదశవాత్తు జారీ కిందపడ్డాడు. దీంతో ఆయనకు తీవ్ర గాయాలు అయ్యాయి.అతనిని వెంటనే ఓ ప్రయివేటు వాహనంలో చికిత్స నిమిత్తం భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గాయాల పాలైన గీత కార్మికున్ని ప్రభుత్వం తక్షణమే 5 లక్షల ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల అధ్యక్షుడు పబ్బతి మల్లేశం,గీతా కార్మిక సంఘం నాయకులు పలుసం స్వామి,గాజుల ఆంజనేయులు కోరారు.



విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

నవతెలంగాణ- ఆలేరురూరల్

విద్యార్థులు విద్యతో పాటు ఆటలలో ఉన్నత స్థాయి ఎదిగి మంచి పేరు రాబించాలని డీఈఓ నారాయణరెడ్డి అన్నారు .మంగళవారం మండలంలోని శర్బనాపురం గ్రామంలో శారద నర్సింహారెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు బహుమతులు అందజేసి షీల్డు బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఎంవి గోవిందరెడ్డి ,రమాదేవి, ఎంఈఓ కృష్ణ, మాజీ ఎంఈఓ బచ్చు లక్ష్మీనారాయణ ,సి వి ఎస్ పబ్లిక్ రిలేషన్ ఫౌండేషన్ చైర్మన్ చామల రవీందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బండి రాజుల శంకర్ ,గ్రామ సర్పంచ్ సిరిగిరి అనిత విద్యాసాగర్ ,రవీందర్ రెడ్డి ,నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.



చేపలు మృత్యువాత

నవతెలంగాణ -అడ్డగూడూరు

మండలం లోని బొడ్డుగూడెం గ్రామంలో రామన్నకుంట చెరువులో చేపలు మృత్యువాత పడుతున్నాయి ఆదుకోవాలని బాధితుడు వెంపల్ల నర్సిరెడ్డి విజ్ఞప్తి చేశారు. భాదితుడు నర్సిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గ్రామంలో ఉన్న రామన్నకుంట చెరువు గ్రామ పంచాయితీ నుండి వేలంపాటలో 8 వేల రూపాయలు చెల్లించి, కొర్రమీను ,బొచ్చె ,రవ్వ ,బంగారు తీగ ,గ్యాస్ కట్ కైకలూరు నుండి 40 వేల చేప పిల్లలను 1 లక్ష రూపాయల వ్యయంతో చెరువులో పోసి రెండు నెలలు అవుతుంది ఇప్పుడు చేపలు మృత్యువాత పడుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు పరిశీలించి నష్ట పరిహారం ఇప్పించాలని కోరారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలి

నవతెలంగాణ- సంస్థాన్ నారాయణపురం

ఈనెల 13,14 తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడ లో జరిగే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం నాయకులు మంగళవారం మండల కేంద్రంలో ప్రచార వాల్ పోస్టర్ ఆవిష్కరించారు.పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆ సంఘం మండల శాఖ అధ్యక్ష,కార్యదర్శులు బాలగోని యాదయ్య,పిల్లలమర్రి శేఖర్, ఉపాధ్యక్షులు కొత్త కోటేశ్వర్, నాయకులు బి. రమేష్,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ- భూధాన్‌పోచంపల్లి

పురపాలక పరిధిలోని బసవలింగేశ్వర కాలనీ మౌలిక సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆ కాలనీ వాసులు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బసవలింగేశ్వర పద్మశాలీ సంఘం అధ్యక్షులు గుండు సత్యనారాయణ ,గౌరవాధ్యక్షులు కర్నాటి పురుషోత్తం వేముల హేలేందర్ కర్నాటి నరసింహ వనం దాసు నరేందర్ రచ్చ వెంకటేశం గాజుల కళావతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

రామన్నపేట : పెరిక కుల సంఘం క్యాలెండర్ ను మంగళవారం మండల కేంద్రంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు మాడిశెట్టి సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు పోతరాజు శంకరయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్టు అబ్బయ్య ప్రధాన కార్యదర్శి కొమిరిశెట్టి నరసింహ అధికార ప్రతినిధి కోట సుధాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గోదాసు శిరీషపృథ్వీరాజ్, గౌరవాధ్యక్షుడు సుగ్రీవులు, సలహాదారు గోదాసు అంజయ్య, ప్రచార ప్రతినిధి కానుగంటి మునీశ్వర్, కోశాధికారి ఊగ్గె రాజేష్, ఉపాధ్యక్షులు కోట విజయ వెంకన్న పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం ఆదర్శ పాఠశాల అనంతారం నందు 2023-2024 గాను ఆరోతరగతి 100 సీట్లకు, ఏడో తరగతి నుండి పదో తరగతి వరకు ఉన్న ఖాళీ సీట్ల ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైందని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ వేముల బాలరాజు మంగళవారం తెలిపారు.విద్యార్థులు http://telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.పరీక్ష ఫీజుగా జనరల్ విద్యార్థులు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 ఫీజుగా చెల్లించాలన్నారు.ప్రవేశాల షెడ్యూల్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు 10/01/2023 నుండి 15/02/2023 వరకు ఉంటుందన్నారు.దీనికి హాల్టికెట్లు డౌన్‌లోడ్ 08/04/2023,పరీక్ష తేదీ 16/04/2023న ఉంటుందన్నారు.పరీక్ష సమయం ఆరో తరగతికి ఉదయం 6-00 గంటల నుండి మధ్యాహ్నం 12-00 గంటల వరకు,ఏడు నుండి పదవ తరగతి వరకు ప్రవేశాలకు పరీక్ష సమయం మధ్యాహ్నం 2-00 గంటల నుండి సాయంత్రం 4-00 గంటల వరకు ఉంటుందన్నారు.ఫలితాలు 15/05/2023న ఉంటాయని, ఎంపికైన వారి జాబితా 24/05/2023న, సర్టిఫికెట్ వెరిఫికేషన్ 25/05/2023 నుంచి 31/05/2023 వరకు ఉంటుందని పేర్కొన్నారు.ప్రవేశాలు ముగిసిన తర్వాత జూన్ 01 నుండి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

దొడ్డనర్సయ్య 24వ వర్ధంతిసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

సాయుధ పోరాట యోధుడు,మాజీ ఎమ్మెల్యే దొడ్డ నర్సయ్య 24వ వర్ధంతిసభను విజయవంతం చేయాలని సీపీఐ రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.మంగళవారం మండలంలోని మార్కెట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.సాయుధ పోరాట కాలంలో నల్లగొండ జిల్లాకు దళ కమాండర్‌గా భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి, ఉపకమాండర్‌గా దొడ్డ నర్సయ్య నాయకత్వాన మొదటిదళం ఏర్పడిందన్నారు.భీమ్‌రెడ్డి నర్సింహారెడ్డి, దొడ్డ నర్సయ్య, దాయం రాజిరెడ్డి, గుంటకండ్లపిచ్చిరెడ్డి, మూల అనంతరెడ్డి, తోట్ల మల్సూర్, పోరెల దాసు, పోరెల్ల మహేష్ , కొండా వెంకటయ్య,దొంగరి ముత్తిలింగం, సమ్మెటలాలు, పొన్నం శేషయ్య, ఎండి యాకువలి, గుంటి వెంకటేశ్వర్లు, ఈ అమరుల వీరత్వం గల స్మారక చిహ్నాలను చిలుకూరులో దొడ్డ నర్సయ్య 24వ వర్ధంతి మహాసభకు తీసుకువెళ్లాలని పార్టీ సమావేశంలో నిర్ణయించామన్నారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా నాయకులు ,తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లంల యాదగిరి,మూరగుండ్ల లక్ష్మయ్య, రైతుసంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు పాల్వాయి పున్నయ్య, పాల్వాయి మల్లేష్ పాల్గొన్నారు.

రేపు ముగ్గులపోటీలు

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలోని సద్దల చెరువు మినీ ట్యాంక్ బండ్ వద్ద సంక్రాంతి పండుగ సందర్భంగా 12 వ తేదీన ఉదయం 9 గంటలకు మహిళలకు ముగ్గులపోటీలు, వంటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వాసవి క్లబ్ ప్రెసిడెంట్ బెలిది శ్రీనివాసులు, వాసవి కపుల్స్ క్లబ్ రీజినల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ రీజినల్ చైర్మెన్ కలకోట లక్ష్మయ్య తెలిపారు.మంగళవారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ముగ్గుల పోటీల కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు.ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ పాల్గొంటారన్నారు. విశిష్టఅతిథులుగా మార్కెట్ చైర్‌పర్సన్ ఉప్పలలితాదేవిఆనంద్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గండూరి ప్రవళిక ప్రకాశ్ పాల్గొంటారని తెలిపారు.ముగ్గులపోటీలలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ముగ్గులపోటీలలో ముగ్గురు విజేతలకు, వంటలపోటీలలో ముగ్గురు విజేతలతో పాటు పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతులు ప్రదానం చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం చైర్మెన్‌మీలావాసుదేవ్, వాసవి వనిత క్లబ్ ప్రెసిడెంట్ కలకోట అనిత, వాసవిసుధాకర్, విజన్ క్లబ్ ప్రెసిడెంట్ సోమాపద్మ, వాసవి కపుల్స్‌క్లబ్ ప్రెసిడెంట్ తొణుకునూరు సంతోష్, వాసవి ఎన్ఆర్ఐ ఫ్యామిలీస్ క్లబ్ ప్రెసిడెంట్ పసుపర్తి కృష్ణమూర్తి,ఐపీసీ ఆఫీసర్ బిక్కుమల్ల కృష్ణ, చల్లాలక్ష్మీ పసుపర్తి జ్యోతి, తల్లాడ శ్రీనివాస్, దాచేపల్లి సత్యనారాయణ, జూలకంటినాగరాజు,బొనగిరి కృష్ణ పాల్గొన్నారు.

మినరల్ వాటర్‌ప్లాంట్ల నిర్మాణపనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని మాచారం గ్రామపరిధిలో గల గుడిబండతండా, విద్యానగర్ (ఎస్సీ కాలనీ)లలో ముదిరెడ్డి రంగారెడ్డి కుమారుడు ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి మంగళవారం తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ మంత్రి జగదీశ్‌రెడ్డి స్ఫూర్తితో గ్రామ ప్రజల కోరిక మేరకు వారి తాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇటీవల మరణించిన తమ అన్న ముదిరెడ్డి గవాస్కర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకొని నిర్మాణ నిర్ణయం తీసుకొని శంకుస్థాపన చేశామన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముదిరెడ్డి రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ పల్లెసైదులు, దేవిరెడ్డి వెంకటరెడ్డి, జూలకంటి దుర్గారెడ్డి, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొల్లక సైదులు, అర్వపల్లి నగేష్, యువనాయకులు గణేష్‌యాదవ్, ఇటికాల రాజేష్, సందీప్‌యాదవ్, గుడిబండతండా, మాచారం, విద్యానగర్,అనిరెడ్డి గూడెం గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నవతెలంగాణ- కోదాడరూరల్



కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి అన్నారు.మంగళవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు ప్రజాప్రతినిధులకు ఈనెల 18న రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే కంటి వెలుగు కార్యక్రమం గురించి ఏర్పాటుచేసిన అవగాహనా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు.మండలపరిధిలోని ప్రజలందరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు అందించాలని కోరారు. ప్రభుత్వం నిర్వహించే ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయాలని కోరారు.అంధత్వ రహిత సమాజ స్థాపన ప్రతి ఒక్కరూ తమవంతుగా కృషి చేయాలని ఈ సందర్భంగా కోరారు.కంటి వెలుగు ప్రత్యేక అధికారి డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని తెలిపారు.గ్రామస్థాయి అవగాహన సమావేశాలు నిర్వహించి కంటివెలుగుపై విశిష్ట ప్రచారం కల్పించాలని ఆరోగ్య సిబ్బందిని కోరారు. ఎంపీడీవో విజయశ్రీ మాట్లాడుతూ పంచాయతీ సెక్రెటరీలు పూర్తి బాధ్యతలు తీసుకొని అవసరమైన ఏర్పాట్లు చేయాలని కోరారు. ఎమ్మార్వో శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండే విధంగా క్యాంపు స్థలాన్ని సిద్ధం చేయాలని అన్నారు. విశృత ప్రచారం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ మల్లెల రాణి, ఎంపీటీసీ నాగేశ్వరరావు, ఆరోగ్య అధికారులు, సర్పంచులు, పంచాయతీ సెక్రెటరీలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగుపై అవగాహన కార్యక్రమాన్ని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు.ఈసందర్భంగా ఎంపీపీ గూడెం శ్రీనివాస్, మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగుపై అవగాహనా కార్యక్రమాన్ని 18 జనవరి 2023 నుండి 100 రోజులు నిర్వహించి పూర్తిచేయాలనుకున్నదన్నారు.మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు ముందస్తు ప్రణాళికతో ఈ కార్యక్రమానికి హాజరై ఆరోగ్య శాఖకు సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసరెడ్డి,పంచాయతీ ఆఫీసర్ ఎస్‌కె.మౌలాలి, సర్పంచులఫోరం మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, మండల ఆరోగ్య విస్తరణఅధికారి గజకంటి ప్రభాకర్, ఇందిరాల రామకృష్ణ, ఉదయగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలకవీడు : ప్రభుత్వం ఈనెల 18 నుండి జూన్ 21 వరకు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంపై, మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ భూక్యా గోపాల్‌నాయక్ అధికారులకు సృష్టం చేశారు.గిరిజన తండాలు, ఆవాస గ్రామాల్లో వృద్ధులు, ప్రజలు సైతం కంటి సమస్యలతో బాధపడుతున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు డోర్‌టు డోర్ సర్వే చేసి రోగులను గుర్తించాలన్నారు. వారిని కంటి వెలుగు క్యాంపులకు తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించాలని కోరారు.కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటాచారి, మండల వైద్య అధికారి సౌమ్య, వైస్‌ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, ఎంపీఓ దయాకర్, ఏపీఎం రమణాకర్, ఐసీడీఎస్ సూపర్‌వైజరు యశోద పాల్గొన్నారు.

చిలుకూరు : రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలని చిలుకూరు మండల ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు.మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన కంటి వెలుగు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆమె మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి జరిగే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ చూపు లేనివారు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఈదయ్య, మండల హెల్త్ ఆఫీసర్ కల్యాణ్, ఎంపీఓ పాండుయాదవ్, మండలకోఆప్షన్ సభ్యులు ఎస్‌కె. మౌలానా పాల్గొన్నారు.

చివ్వెంల: ఈనెల 18వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ధరావత్ కుమారి బాబునాయక్ పిలుపునిచ్చారు.కంటి వెలుగు మండలస్థాయి అవగాహనా సదస్సు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు.ఈనెల18 మొదటి విడతగా చివ్వెంల,తిరుమలగిరి గ్రామాలలో కంటి వెలుగు వైద్య పరీక్షలు, చికిత్స ప్రారంభ మవుతా యన్నారు.రేపటినుండి మూడు రోజులలో ప్రతి గ్రామపంచాయతీలో సంబంధిత సర్పంచ్, ఎంపీటీసీ ఆధ్వర్యంలో గ్రామస్థాయి అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మి, వైద్యాధికారులు డాక్టర్ రాజ్‌కుమార్, సుశాన్, కంటి వైద్యనిపుణులు డాక్టర్ మంగ, ఎంపీఓ గోపి, ఏపీఎం రాంబాబు, హెల్త్ సూపర్‌వైజర్ శేషయ్య, సర్పంచులు కలకోట్ల సైదులు, ధరావత్ వీరన్న,ఎంపీటీసీలు కోడి బండయ్య, దస్తగిరి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, హెల్త్ సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 18 నుండి 30జూన్ వరకు నిర్వహించే 100 రోజుల కంటి వెలుగు పథకాన్ని విజయవంతం చేయాలని పీఏసీఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి అన్నారు.మండలకేంద్రంలోని రైతువేదికలో కంటి వెలుగు పథకంపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరేష్, డాక్టర్ స్రవంతి, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలగిరి: ఈ నెల 18 రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే 2వ విడత కంటి వెలుగుపై తిరుమలగిరి పీహెచ్‌సీలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, డాక్టర్ మల్లెల వందన, ఎంపీఓ మారయ్య, సీహెచ్ఓ బిచ్చునాయక్, కౌన్సిలర్ బత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా లవకుశ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ రాష్ట్ర మలిదశ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు, బీఆర్ఎస్‌కేవీ మున్సిపల్ కార్మిక సంఘం గౌరవ సలహాదారులు, మత్స్య కార్మిక సంఘం గౌరవఅధ్యక్షులు ఆకుల లవకుశ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి.స్థానిక లవకుశ నివాసంలో మున్సిపాలిటీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ జవాన్లు, కార్మికులు లవకుశను శాలువాతో సన్మానించారు. స్వీట్లు పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు జల్లి కృష్ణ, పట్టణ అధ్యక్షుడు సిద్దాల భిక్షం, తలారి వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్, మున్సిపల్ జవాన్లు కొండేటి వెంకన్న, పోతుగంటి వేణు, ఖమ్రుద్దీన్, శ్రావణ్, మహేష్, శ్రీనివాస్, దండుఉపేందర్,గట్టునాగరాజు, గట్టు నరేష్, బీఆర్ఎస్ 25వ వార్డు అధ్యక్షుడు శ్రీపాద జానకిరాములు, మోర జానకిరాములు, సందనబోయిన నాగరాజు, ఢిల్లీ పావని ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సన్నిధానంలో అన్నదానం ఏర్పాటు చేయడం అభినందనీయం

నవతెలంగాణ-కోదాడరూరల్

ఎనిమిదేండ్లుగా అయ్యప్ప స్వాములకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించేందుకు గాలి శ్రీనివాసనాయుడు చేస్తున్న కృషి అభినందనీయమని కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఆవుల రామారావు పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని హుజూర్‌నగర్‌రోడ్‌లో గల సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం చివరి రోజు కావడంతో స్వామివారికి ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు.ఎనిమిదేండ్లుగా లక్షల మంది భక్తుల కడుపు నింపేందుకు సమాజశ్రేయస్సు కోసం గాలి శ్రీనివాస్‌నాయుడు పడుతున్న తపన, కృషి అభినందనీయమన్నారు.సన్నిధానానికి తన వంతు సహాయ సహకారాలు తప్పక అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, సీతారాంసింగ్, శ్రీను, లింగయ్య, మిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు చిరు భద్రతాకార్డులు పంపిణీ

నవతెలంగాణ-కోదాడరూరల్

హైదరాబాద్‌లోని చిరంజీవి చారిటబుల్ ట్రస్ట్ నందు ఎక్కువసార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు చిరుభద్రతా కార్డులను మంగళవారం పంపిణీ చేశారు.పట్టణానికి చెందిన చిరంజీవి యువత జిల్లా కార్యదర్శి గుండెపంగు రమేష్ చిరుభద్రత కార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ అత్యధిక సార్లు రక్తదానం చేసిన రక్తదాతలకు రూ.7 లక్షల వరకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తూ రక్తదాతలకు బీమా భద్రత కార్డులను అందజేయడం మంచి పరిణామమన్నారు. ఎక్కువమంది రక్తదాతలను ప్రోత్సహించుటకు దోహదపడుతుందన్నారు.అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షులు రవణం స్వామినాయుడు పర్యవేక్షణలో ఈ కార్డులను చిరంజీవి సోదరి డాక్టర్ మాధవి చేతులమీదుగా అందజేశారు. రక్తదాతల కుటుంబ సభ్యులకు ఆసరాగా ఉంటుందని తెలిపారు.

కృష్ణాజలాల వాటా సాధనలో విఫలమైన కేసీఆర్

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర విభజనఅనంతరం కృష్ణాజలాల్లో తెలంగాణకు రావాల్సిన న్యాయమైన వాటా సాధనలో సీఎం కేసీఆర్ విఫలమయ్యాడని తెలంగాణ జనసమితి రాష్ట్ర కమిటీ సభ్యులు గట్ల రమాశంకర్ విమర్శించారు.ఈనెల 11వ తేదీన హైదరాబాద్‌లో జరిగే కృష్ణానది జల దీక్షను విజయవంతం చేయాలని కోరుతూ మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కరపత్రం విడుదల చేసి మాట్లాడారు.తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు మాండ్ర మల్లయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం నీళ్లు, నిధులు, నియామకాల కోసం ఎందరో అమరులు పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు బంగారు తెలంగాణతో మభ్యపెడుతూ తెలంగాణ సబ్బండ ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు.మిగులు రాష్ట్రం ఉన్న తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మారిందని ఆరోపించారు.కేంద్ర ప్రభుత్వం గెజిట్‌ను తెస్తే నేటికి రాష్ట్ర ప్రభుత్వం నుండి స్పందన లేదన్నారు.ఈ కార్యక్రమంలో యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నారబోయిన కిరణ్‌కుమార్, లీగల్ సెల్ జిల్లా కన్వీనర్ కుంచం చంద్రకాంత్, కో కన్వీనర్ వీరేశ్ నాయక్, విద్యార్థి సమితి జిల్లా అధ్యక్షుడు వినయ్‌గౌడ్, సంపత్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బొడ్డుపల్లి కాడయ్యకు మూడేండ్లు జైలు

● తీర్పు వెలువరించిన జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చందన

నవతెలంగాణ- రామన్నపేట

మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన బొడ్డుపల్లి కాడయ్య 2015 సంవత్సరంలో గ్రామంలోని ఒక మహిళ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, అసభ్యంగా ప్రవర్తిస్తూ చంపుతానని బెదిరించిన కేసులో నిందితుడైన ఆయనకు మూడేండ్లు జైలు శిక్ష, రూ. 2వేల జరిమానా విధిస్తూ స్థానిక జడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ చందన మంగళవారం తీర్పును వెలువరించారు. ఈ కేసును అప్పటి ఎస్సై జి. రాజశేఖర్ విచారణ చేసి కోర్ట్ లో చార్జ్ షీట్ సమర్పించగా, ఏపీపీ పి. వెంకట ఆవినాష్ ఫిర్యాది తరుపున వాదనలు వినిపించినారని స్థానిక ఎస్సై ఎం లక్ష్మయ్య తెలిపారు.

43వ రోజుకు భూ నిర్వాసితుల దీక్షలు

నవతెలంగాణ- భువనగిరిరూరల్

మండలంలోని బిఎన్ తిమ్మాపురం భూ నిర్వాసితుల రిలే నిరాహార దీక్షలు మంగళవారం నాటికి 43వ రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపీటీసీ శారద ఆంజనేయులు యాదవ్, దర్శన్ రెడ్డి, రావుల నందు, జిన్నా నరసింహ, వల్దాస్ హరినాథ్, పిన్నం పాండు, జిన్నశ్రీశైలం,బాలయ్య, పిన్నెం ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ- ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా 1984 85 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఒకరికొకరు కలుసుకొని గత జ్ఞాపకాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు. అప్పటి ఉపాధ్యాయుల పుణ్యమే ఈరోజు ప్రతి ఒక్కరం వివిధ స్థాయిలో ఎదిగామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అప్పటి ఉపాధ్యాయులు మల్లేశం, చారి ,రాములు, స్టీఫెన్ ,మల్లారెడ్డి అప్పటి విద్యార్థులు సురేష్ రెడ్డి ,సీత అంజయ్య ,జనగాం శ్రీలత రెడ్డి, కొంతం విజయశ్రీ ,హేమంత్ రెడ్డి, రామచంద్రయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

చీడపీడల నుంచి పంటలను కాపాడుకోవాలి

● ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-మోత్కూర్

చలి తీవ్రతతో పంటలను ఆశించే చీడపీడల ఉధృతి అధికమవుతుందని, రైతులు జాగ్రత్త వహించి వాటి నివారణకు చర్యలు తీసుకోవాలని ఏరువాక కేంద్రం యాదాద్రి జిల్లా శాస్త్రవేత్తలు డాక్టర్ మధుశేఖర్, డాక్టర్ నరేందర్ సూచించారు. మున్సిపాలిటీ పరిధిలోని జామచెట్లబావిలో డ్రమ్ సీడర్ పద్ధతిలో సాగు చేసిన వరి, మిరప, వేరుశనగ, చెరుకు, మామిడి తోటలను మంగళవారం వారుపరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రం సీడర్, వెదజల్లే పద్ధతిలో సాగు చేస్తున్న వరిలో కలుపును నివారణే ప్రధాన సమస్య అయినందున దిగుబడి తగ్గకుండా కలుపు నివారణపై దృష్టి పెట్టాలన్నారు. మిరపలో తామర పురుగు ఉధృతి అధికంగా ఉందని, దాని నివారణకు సెఫిన 400 మిల్లీలీటర్లు ఎకరానికి, ఎక్స్పోనస్ 34 మిల్లీలీటర్లు ఎకరానికి, టోల్ఫెన్ పైరాయిడ్ 1.5 మిల్లీలీటర్లు లీటర్ నీటిలో కలిపి వారం నుంచి పది రోజుల వ్యవధిలో ఒకదాని తర్వాత ఒకటి మార్చి పిచికారి చేయాలన్నారు. వేరుశనగ(కదిరి లేపాక్షి) పంటలో బోరాన్ లోపం గమనించామని, ఊడ వచ్చే సమయంలో జిప్సం 200 కిలోలు ఎకరానికి వేయడంతో ఊడలు బాగా వచ్చి గింజ నిండుగా ఏర్పడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మోత్కూర్ క్లస్టర్ ఏఈవో తుంగ గోపీనాథ్, రైతులు మర్రి రాములు, మన్నె రాములు, మన్నె నర్సయ్య, మర్రి నరేష్, మన్నె దశరథ, మన్నె వెంకటేశం, మన్నె రాములు పాల్గొన్నారు.

కీడలకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అడ్డగూడూరు

మండలకేంద్రంలో యస్ వి ఆర్ ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లాల గ్రామీణ స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలలో బాగంగా మంగళవారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీచైర్మన్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మందుల సామేల పాల్గొని క్రీడాకారుల ఆటలకు టాస్ వేసి ,యూత్ క్లబ్ కు 5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈకార్యక్రమాలలో యస్ వి ఆర్ ఫ్రెండ్స్ యూత్ క్లబ్ సభ్యులు ,క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్లంకి హై స్కూల్లో వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ- రామన్నపేట

భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మండలంలోని వెల్లంకి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఫిట్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. మనోవిజ్ఞానం పెంపొందించడంలో భాగంగా విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై పోటీలు జరిపినట్లు ఫిట్ ఇండియా మీడియా ఇన్ ఛార్జి తలారి గణేష్ తెలిపారు. ప్రతిభ కనపరచిన వారికి బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎ.సత్తి రెడ్డి, టీచర్స్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, ఎ.బాలాజీ, ఎ.వెంకటేశం ఏఎం, పి.వెంకటేశ్వర్లు, సీహెచ్.యాదగిరి, కె.నర్మద, డి.ఉమా మహేశ్వరి ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ -భువనగిరిరూరల్

భువనగిరి మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గడ్డం సురేష్ డిసెంబర్ 31వ తేదీన తెల్లవారుజామున ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. వయస్సు 38 ఏండ్లు, వృత్తి మేస్త్రి, చామనా చాయ రంగు, ఐదు అడుగుల ఐదు ఇంచులు ఉంటాడని తెలిపారు. మంగళవారం అతని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుగుతున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు రూరల్ పోలీస్ స్టేషన్లో గాని, 9381739971 నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు.

గ్రామాలభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ- వలిగొండ రూరల్

గ్రామాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని పహిల్వాన్ పురంలో ఎమ్మెల్సీ సీడీపీ నిధులు 10 లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ హాలు ప్రారంభించారు. అదేవిధంగా ఎస్సీ కమ్యూనిటీ హాలు శంకుస్థాపన, కంచనపల్లిలో 13లక్షల 25 వేల తో నిర్మించనున్న కమ్యూనిటిహాలుకు శంకుస్థాపన, వెలవర్తిలో 10 లక్షల వ్యయంతో నిర్మించిన కమ్యూనిటిహాలు ప్రారంభం,క్రీడాప్రాంగణంలో క్రీడల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు ప్రదానం,అరూర్ లో 5లక్షల 13 వేలతో నిర్మించనున్న పాఠశాల ఆదనపు గది నిర్మాణానికి శంకుస్థాపన,అప్పారెడ్డిపల్లె లో ఎస్సీ క్షమ్యూనిటీ హాలు ప్రారంభోత్సవం, ఎం తుర్కపెల్లిలో 10 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమ్యూనిటీ హాలు



ప్రారంభం,బీసీ కమ్యూనిటిహాలు ప్రారంభోత్సవం, సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, మండలకేంద్రంలోని వెంకటేశ్వర కాలనీలో సీసీ రోడ్లకు శంకుస్థాపన,ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని గ్రామాలను ప్రభుత్వం సమగ్రాభివృద్ధితో పాటు అన్ని మౌలిక వసతులతో అభివృద్ధి చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి, ఎంపిపి నూతి రమేష్, జెడ్పిటిసీ వాకిటి పద్మా ఆనంతరెడ్డి, వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాల్ నర్సింహ, సర్పంచులు తుమ్మల వెంకట్ రెడ్డి, కొమిరెల్లి రమా బాలకృష్ణారెడ్డి, పసల అన్నమెరి శౌరి, చిట్టెడి జయమ్మ జనార్దన్ రెడ్డి, తుమ్మల పద్మమ్మ, బోళ్ల లలితా శ్రీనివాస్, ఎంపిటిసిలు చేగురి భారతమ్మ గోపాల్, నోముల మల్లేషం, ఎడవెల్లి సత్తెమ్మ యాదయ్య, పసల జ్యోతి విజయ, తుమ్మల వెంకట్ రెడ్డి, పలుసం రమేష్, కుందారపు యశోద కొమురయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు, అరూర్ పిఏసీఎస్ చైర్మెన్ చిట్టెడి వెంకట్ రాంరెడ్డి,ఎంపిడిఓ గీతారెడ్డి,తహశీల్దార్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బీబీనగర్‌లో విషాద ఛాయలు

● రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి ఆరుగురు మృతి



నవతెలంగాణ- బీబీనగర్

బీబీనగర్ పట్టణానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు సభ్యులు కారు ప్రమాదంలో మరణించడంతో బీబీనగర్ లో విశాద ఛాయలు నెలకొన్నాయి,స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన బొళ్ళ సమ్మయ్య ,స్రవంతి దంపతులు తమ మొక్కలు చెల్లించుకునేందుకు వేములవాడలోని రాజరాజేశ్వరి దేవాలయానికి తమ సొంత కారు లో తమ అత్త మామ బొట్టు వెంకటయ్య ,బొట్టు రాజమణి తో పాటు సోమవారం నాడు వేములవాడకు వెళ్లి తిరిగి బీబీనగర్ వచ్చే క్రమంలో సిద్దిపేట, జిల్లా జగదేవుపుర్ మండలం, మునిగడప గ్రామం వద్ద కారు అదుపుతప్పి కల్వర్టు లో పడడంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు సమ్మయ్య(38), స్రవంతి(32), పిల్లలు భవ్యశ్రీ(12), కార్తీక్ (10)తో పాటు రాజమణి (50)లు అక్కడికక్కడే మృతి చెందారు, బొట్టు వెంకటయ్యకు (56)తీవ్ర గాయాలు కావడంతో స్థానికులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు సమాచారం, కుటుంబ సభ్యులు మృతి చెందడంతో వారి బంధువులు శోకసముద్రంలో మునిగిపోయరు.

యువతకు ఆటలు అవసరం

నవతెలంగాణ -ఆలేరురూరల్

క్రికెట్ పోటీలను ప్రారంభించిన పడాల శ్రీనివాస్ యువత మానసికోల్లాసంగా ఉండాలంటే ఆటలు అవసరమని ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పడాల శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని గుండ్లగూడ గ్రామంలో సిఎస్ఐ స్కూల్లో నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను వారు ప్రారంభించి ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రీడా పోటీల నిర్వహణతో యువతలో నైపుణ్యంతో పాటు మానసిక సమతుల్యత కోడితత్వం ఐకమత్యం పెంపొందుతుందని తెలిపారు .మొదటి మ్యాచ్ తుర్కపల్లి ఆలేరు జట్ల మధ్య ఆట ప్రారంభించారు. అనంతరం యువత పడాల శ్రీనివాస్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు దూసరి రాఘవేంద్ర, టౌన్ అధ్యక్షుడు బడుగు జాంగిర్ ,పులిపలుపుల మహేష్, కోల నరేష్ ,కళ్లెం రాజు, నాగేష్ ,సతీష్ ,పరశురాం, గణేష్ ,సన్నీ పాల్గొన్నారు

కాంగ్రెస్ మండల సమావేశం

నవతెలంగాణ -తుర్కపల్లి

మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు దానవత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో పాద యాత్ర పై ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 26 నుంచి టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేపట్టే హాత్‌సే హాత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్ నాయక్, ఎంపీటీసీలు శ్రీనివాస్ యాదవ్, మెహన్ బాబు, వనజ హన్మంత్ రెడ్డి, ప్రతిభ రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి,జిల్లా బీసీ సెల్ కార్యదర్శులు వెంకటేష్, పవన్, మండల బీసీ సెల్ అధ్యక్షులు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలపై చూపుతున్న వివక్షను రూపుమాపాలి

నవతెలంగాణ - భువనగిరి

సమాజంలో ఉన్న మహిళల పైన చూపుతున్న వివక్షను, దాడులను రూపుమాపాలని ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల ప్రిన్సిపల్ చంద్రకళ, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో



ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని విద్యార్థినిలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లోకి రాణిస్తానే దేశంలో మహిళా సాధికారతను సాధించాలన్నారు. ఎస్ఎఫ్ఐ నాయకురాలు కూకుట్ల శివాని అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలోపట్టణ కౌన్సిలర్లు బానోతు వెంకన్న, పంగారెక్కల స్వామి ఐద్వా పట్టణ అధ్యక్ష కార్యదర్శులు క ల్లూరి నాగమణి, దాసరి మంజుల ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఈర్ల రాహుల్ చింతల శివ బీబీనగర్ మండల కార్యదర్శి సందెల రాజేష్,ఎస్ఎఫ్ఐ కళాశాల నాయకురాలు మానస, అంజలి ,యమునా, పల్లవి, పుష్ప ఎస్ఎఫ్ఐ పట్టణ నాయకులు ఈర్ల కార్తీక్ బుగ్గ ఉదయ్ యువరాజ్ జక్కుల శివ మైలారం శివలు పాల్గొన్నారు.

గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన గీత కార్మికుడు రేగటి నర్సయ్య గౌడ్ కుటుంబానికి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, తాటి కార్పొరేషన్ చైర్మెన్ ఐఎఎస్ బుర్రా వెంకటేశం సహకారంతో మంగళవారం రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. గీత కార్మికుడు నర్సయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తాటి చెట్టు పై నుంచి జారి పడి గాయపడగా చైర్మన్ వెంకటేశంసహకారంతో తాటి కార్పొరేషన్ నుంచి ఆర్థిక సాయం మంజూరు తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ యువజన సంఘం యాదాద్రి జిల్లా కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, రాష్ట్ర కార్యదర్శి చిత్తలూరి కృష్ణమూర్తి, గ్రామ సంఘం అధ్యక్షుడు రాచకొండ కనకయ్య , రాచకొండ మల్లయ్య, సుధాకర్, మొగలగాని వెంకటేష్ , గనగాని రాజేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత కంటి పరీక్షలను స్వదియోగం చేసుకోవాలి

-మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి అన్నారు మంగళవారం మున్సిపల్ కార్యాలయం లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ఈనెల 18 నుండి 6 ఏప్రిల్ వరకు పురపాలక పరిధిలోని 12 వార్డులలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు కంటి వెలుగుపై అవగాహన ఈనెల 13న పౌరపాలక కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం పై అవగాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో బాల శంకర్ తెలిపారు ఇట్టి కార్యక్రమానికి బోనగిరి శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు అంజలి ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు కమిషనర్ భాస్కర్ రెడ్డి వైస్ చైర్మన్ లింగస్వామి కౌన్సిలర్లు పెద్దల చక్రపాణి గుండు మధు సామల మల్లారెడ్డి దేవరాయ్ కుమార్ పాల్గొన్నారు

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామంలో గ్రంథాలయం ఆవరణంలో బీర్ల ఫౌండేషన్ చైర్మెన్ బీర్ల ఐలయ్య నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంపీపీ గంధమల్ల అశోక్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు ,గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ రాజు, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ పాల్గొన్నారు.

‘కంటి వెలుగు’రెండో విడతను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలు దూరం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ కొండూరి భవాని పవన్ కోరారు.మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు - 2 అవగాహనా కార్యక్రమంలో వారు మాట్లాడారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో ముందుకు తీసుకెళ్లాన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాజు, డిప్యూటీ తహసీల్దార్ హర్షద్,ఎంపీపీ కొండూరు భవాని పవన్ పవన్‌కుమార్,సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి,సర్పంచ్ పున్రెడ్డి సుమతిరెడ్డి,కాయితి జితేందర్‌రెడ్డి,కేశగోని రవీందర్,బాల్‌సింగ్‌నాయక్,దీప్లానాయక్, ఎంపీటీసీలు ఎల్లంకి వరలక్ష్మి అశోక్, బూర్గు ధనమ్మ పెద్దమల్లయ్య,చెట్టిపల్లి కిష్టమ్మ రాములు,మండల వైద్యాధికారులు శ్రీదేవి,వంశీకృష్ణ పాల్గొన్నారు.

నాంపల్లి: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నాంపల్లి ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి కోరారు.మండల ప్రజాప్రతినిధులు, అధికారులతో ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ కంటిచూపు సమస్యతో బాధపడుతున్న వారు ఆస్పత్రికి వెళ్లి చికిత్స చేయించుకోలేని వాళ్ళ కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు.ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటిలో 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరికి అదే గ్రామంలో కంటి పరీక్షలు చేసి, సమస్య లు ఉన్నవారికి తగిన మందులు ,కంటి అద్దాలు అక్కడే ఇచ్చి,ఆపరేషన్ లాంటిది అవసరమైతే దగ్గర్లో ఉన్న హాస్పిటల్లో చేయిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శేషు, నాంపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యులు ఇస్రాత్ ఉన్నీస, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు మునగాల సుధాకర్‌రెడ్డి, ఎంపీటీసీ బెక్కం రమేశ్, వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో...

ఏఐఎస్ఎఫ్-2023క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-డిండి

అఖిల భారత విద్యార్థి సమాఖ్య దేవరకొండ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎస్సై సురేష్, ఏఐఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షులు సురిగి వినయ్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఈ దేశ స్వతంత్రం కోసం పోరాడిన గొప్ప విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు.అనంతరం వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో, విద్యాసంస్థలకు, విద్యార్థులకు క్యాలెండర్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రియాజ్, నాయకులు వెంకటేష్, రాహుల్, నరేంద్ర చారి, రమేష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

బంకట్‌లాల్ మృతి బాధాకరం

నవతెలంగాణ-చందంపేట

దేవరకొండ ఎమ్మెల్యే,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్‌చందంపేట మండలం దేవరచర్లకి చెందిన మాజీ ఎంపీటీసీ మకట్ లాల్ తండ్రి కేతవత్ బంకట్ లాల్ మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు,నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం చందంపేట మండలం దేవరచర్ల గ్రామంలో బంకట్ లాల్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శించారు. ఆయన వెంట కేతవత్ శంకర్ నాయక్,కేతవత్ నెహ్రు,వంకునవత్ బిక్కు,వాడిత్య బాలు,కేతవత్ రవీందర్,రవి,వంకునవత్ నాగు,బోడ్డుపల్లి కృష్ణ తదితరులు ఉన్నారు.

బాలల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి

నవతెలంగాణ-చింతపల్లి

బాలల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని చింతపల్లి జెడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, ఎంపీపీ కొండూరు భవాని పవన్ అన్నారు.చింతపల్లి మండల బాలల పరిరక్షణ కమిటీ చైర్మెన్‌గాఎంపీపీ కొండూరు భవానిని ఎంపిక చేశారు.ఈ సందర్భంగా కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి, కొండూరు భవాని పవన్ మాట్లాడుతూ బాలలపై లైంగిక వేధింపులకు గురి కాకుండా, బాల్య వివాహాలు జరుగకుండా,బాల కార్మికులుగా పనిచేయకుండా ఉండేందుకు మండల బాలల పరిరక్షణ కమిటీలతో బాలల సంబంధించి ఎటువంటి సమస్యలున్న 1098 చైల్డ్ హెల్ప్ లైన్‌కు ఫోన్ చేసి తెలియజేస్తు వ్యక్తి గత బాధ్యతలు బాలలను పరిరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ లావణ్యకుమారి, ఎంపీడీఓ రాజు, స్థానిక సర్పంచ్ ముచర్ల యాదగిరి,మండల సర్పంచులఫోరం మండలఅధ్యక్షులు గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్లు శ్రీదేవి, పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ వాహనాలకు వేలం

నవతెలంగాణ-హాలియా

హాలియా ఎక్సైజ్‌శాఖ పరిధిలో వివిధ కేసుల్లో పట్టుబడిన ద్విచక్ర వాహనాలకు సంబంధించిన వేలంపాటను ఈనెల 12వ తేదీన వేలం నిర్వహిస్తున్నామని ఇన్‌చార్జి సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.వేలంపాటలో మహీంద్రా జీబు,స్ప్లెండర్ ప్లస్, ఎక్సెల్ మోపెడ్, టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్ వాహనాలు వేలంపాటకు ఉన్నాయన్నారు.వేలం పాటలో పాల్గొనే వారు పాటకు సంబంధించి షరతులను స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

నవతెలంగాణ-నిడమనూరు

బీసీ సంక్షేమ సంఘం నాగార్జున సాగర్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా నిడమనూరు మండలం శాఖాపురం గ్రామానికి చెందిన నల్లగంతుల యాదగిరిని, మండల అధ్యక్షుడిగా ముప్పారం గ్రామానికి చెందిన అనబోయిన కొండల్‌ను నియమించారు.బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఈ మేరకు నియామక ఉత్తర్వులు జారీచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలను ఐక్యం చేసి రాజ్యాధికారం చేపట్టేందుకు తన వంతు ఉద్యమాన్ని నిర్వహిస్తామన్నారు.బీసీల హక్కులకై నిరంతరం ఉద్యమిస్తామని తెలిపారు. తమ నియామకానికి సహకరించిన బీసీ యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రేపాకుల ఆంజనేయులు యాదవ్ బీసీ సంక్షేమ సంఘం మండల నాయకులకు నేతలకు కృతజ్ఞతలు తెలిపారు.



నేడు ‘కంటి వెలుగు’ పై సమీక్షా సమావేశం

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ ప్రభుత్వం ఈనెల 18 తేదీ నుండి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత"కంటి వెలుగు" కార్యక్రమం పై నేడు మర్రిగూడ మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్టు మంగళవారం ఎంపీడీవో జె.వెంకటేశ్వరరావు ప్రకటనలో తెలియజేశారు.ఈ కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయ మిత్రులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-చిట్యాల

ముదిరాజ్ సంఘం నూతన క్యాలెండర్‌ను మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్యాల మండలంలోని కొన్ని గ్రామాలలో అసంపూర్తిగా ఉన్న మృత్యు సొసైటి భవనాలకు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయుటకు నిధులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉప్పర బోయిన స్వామి, జిల్లా కార్యదర్శి నూచి వెంకటేశం మండల అధ్యక్షులు బురగపట్ల చిమ్మయ్య ముదిరాజ్, కార్యదర్శి గుడిసె యాదయ్య ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

18 నుంచి వంద రోజులు కంటి వెలుగు

- ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రవేశపెడుతున్న కంటి వెలుగు ఈనెల 18 నుంచి వంద రోజుల వరకు కొనసాగుతుందని ఎంపీపీ సూది రెడ్డి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు మండల పరిషత్ కార్యాలయంలోమంగళవారంవైద్య అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియం చేసుకొని కంటిచూపు మెరుగు పరుచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఉచితంగా కంటి అద్దాలను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య. స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి. ఎంపీడీవో యాదగిరి. డాక్టర్లు సారాసుల్తానా. శ్రీనివాస్. సి హెచ్ ఓ శ్రీరాములు. అండాలు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

విద్యా సంవత్సరం 2022 - 23 కు సంబంధించి ఉపకార వేతనాల కోసం ఈ నెల 31 లోగా దరఖాస్తు చేసుకోవాలని బీసీ అభివృద్ధి అధికారిని పుష్పలత మంగళవారం ఒక ప్రక్రియలో తెలిపారు. రెన్యువల్ నూతన విద్యార్థులు తమ వివరాలను telangana. Cgg. Gov. In లో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. నేటికీ 1426 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకునేలా సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ ల ద్వారా బిసి వెల్ఫేర్ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. 2017 - 18, నుండి 2021- 22 వరకు ఫీజు రీయింబర్స్మెంట్, యుటిలైజేషన్ సర్టిఫికెట్లను, కళాశాల ప్రిన్సిపాల్ లు బిసి వెల్ఫేర్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.



కరెంట్ షాక్‌తో పాడిగేదె మృతి

తిరుమలగిరిసాగర్ :మండలంలోని శిల్గాపురం గ్రామానికి చెందిన షేక్ మౌలాన రైతుకు చెందిన పాడి గేదె సోమవారం సాయంత్రం కరెంట్‌షాక్‌కు గురై మృతి చెందిది.గేదె విలువ రూ.50 వేలు ఉంటుందని బాధితుడు వాపోయాడు. ప్రభుత్వం తనను ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతున్నాడు.

సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యం

నవతెలంగాణ-చందంపేట

సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.నేరడుగొమ్ము మండలం పేర్వాల,ధర్మారెఖ్య తండా గ్రామాలలో రూ.40లక్షల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.మన ఊరు -మన ప్రభుత్వం-మన పథకాలు కార్యక్రమం భాగంగా నేరడుగొమ్ము మండలం పేర్వాల గ్రామంలో రూ.20 లక్షలతో, ధర్మారేఖ్య తండాలో రూ.20 లక్షల పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా గ్రామాలలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మ నాయక్, జెడ్పీటీసీ కేతావత్ బాలు, సర్పంచుల ఫోరం మండలఅధ్యక్షులు లోకసాని తిరపతయ్య,వైస్ఎంపీపీ అరేకంటి రాములు,పీఏసీఎస్ మాజీ చైర్మెన్ బైరెడ్డి కొండల్‌రెడ్డి, ఎంపీటీసీలు సరోజసంతోష్, వాంకునవత్ బిక్కు,సర్పంచులు ఖతీజబషీర్,కేతావత్ సీతారాం, మండల ప్రధాన కార్యదర్శి కేతావత్ రవీందర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు, పల్స వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్‌గౌడ్,కేతావత్ చెన్న, దూడ బావోజీ,భారత్,ముక్కమల్ల సాయన్న,వంకూనవత్ నాగు నాయక్,చెన్నకేశవులు,రాజు, ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయ్, ఎంఇఓ సౌమ్యనాయక్, ఏఈ రాజు,మాజీ ఎంపీటీసీ పేర్వాల వెంకటయ్య,సత్యనారాయణ పాల్గొన్నారు.



మిషన్ భగీరథతో ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు

నవతెలంగాణ-చందంపేట

మిషన్ భగీరథ ద్వారా అని గ్రామాలకు సురక్షిత తాగునీటిని అందిస్తామని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.మంగళవారం నేరడుగొమ్ము మండలం పేర్వాల గ్రామంలో రూ.20లక్షలతో నిర్మిస్తున్న మిషన్ భగీరథ ట్యాంక్ పనులకు,ధర్మారెఖ్య తండాలో నిర్మించిన మిషన్ భగీరథ ట్యాంక్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకం దేశానికి ఆదర్శమన్నారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మిషన్ భగిరథ పథకాన్ని చేపట్టిందన్నారు.భవిష్యత్‌లో తాగు నీటి ఇక్కట్లనేవి లేకుండా ఉండేలా సీఎం కేసీఆర్ ప్రత్యేక చర్యలు తీసుకుంతున్నారని తెలిపారు.దేవరకొండ నియోజకవర్గం లోని గ్రామాలలో వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపడ్తామన్నారు.పేర్వాల గ్రామంలో రూ.12.60లక్షలతో నిర్మించిన శ్మశానవాటికను ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ బాణావత్ పద్మహన్మనాయక్,జెడ్పీటీసీ కేతావత్ బాలు,సర్పంచుల ఫోరంమండల అధ్యక్షులు లోకసాని తిరపతయ్య, వైస్ఎంపీపీ అరేకంటి రాములు,పీఏసీఎస్ మాజీ చైర్మెన్ బైరెడ్డి కొండల్ రెడ్డి,ఎంపీటీసీలు సరోజ సంతోష్,వాంకునవత్ బిక్కు,సర్పంచులు %ాఖ% ఖతీజబషీర్,కేతవత్ సీతారాం,మండల ప్రధాన కార్యదర్శి కేతవత్ రవీందర్,మాజీ మార్కెట్ డైరెక్టర్ వాడిత్య బాలు,పల్స వెంకటయ్య,బోడ్డుపల్లి కృష్ణ,కుంభం నరేష్‌గౌడ్,కేతావత్ చెన్న,దూడ బావోజీ, భరత్, ముక్కమల్ల సాయన్న,వంకూనవత్ నాగు నాయక్,చెన్నకేశవులు,రాజు,ఎంపీడీఓ ఝాన్సీలక్ష్మీబాయి,ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అంజయ్య,మాజీ ఎంపీటీసీ పేర్వాల వెంకటయ్య,సత్యనారాయణ,రామస్వామి, ఇస్తారు,అధికారులు, పాల్గొన్నారు.

సుధా బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్గొండకలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని రెన్సీ రెస్టారెంట్ బాన్ కె టు హాల్ నందు మంగళవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సుధా బ్యాంక్ సీఈవో ఎండి పెద్దిరెడ్డి, చైర్మన్ మీలా, మహదేవ్, గణేష్, డైరెక్టర్లు కే శంకర్ లాల్, శ్రవణ్ కుమార్, ప్రముఖ కవి వేణు సంకోజూ,పర్యావరణ కార్యకర్త మిట్టపల్లి సురేష్ గుప్తా, డాక్టర్ పుల్లారావు, బ్యాంక్ మేనేజర్ భీష్మచారి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ శాఖ సభ్యత్వాలనమోదు

చిట్యాలటౌన్ :పట్టణంలో గల గ్రంథాలయ సభ్యత్వాలను చేర్చుటలో భాగంగా మంగళవారం స్థానిక గ్రంథాలయ చైర్మెన్ దాసరి నరసింహ లైబ్రేరియన్ అనిల్ కు రూ.100 ఇచ్చి సీఐ శివరామిరెడ్డి, ఎస్ ఐ ఎన్ ధర్మ గ్రంథాలయ సభ్యత్వాన్ని తీసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ శివరామిరెడ్డి మాట్లాడుతూ యువత గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకొని జ్ఞానం నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి రవీందర్ రెడ్డి ఆవుల ఆనంద్ పాల్గొన్నారు.

విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం అవసరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్



విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవం అవసరమని గడ్డిపల్లి కెవికె శాస్త్రవేత్త బి లవకుమార్ అన్నారు.మండల కేంద్రంలో గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా లయోల కాలేజీకి చెందిన బీఎస్సీ వ్యవసాయ డిగ్రీ కోర్సు విద్యార్థులు మంగళవారం మండలకేంద్రంలోని జెడ్పీ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన గ్రామీణ అవగాహనా సదస్సులో శాస్త్రవేత్త డి.ఆదర్శ్‌తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థులు గ్రామస్తులతో సంభాషించి వారి సమస్యలను గుర్తించి తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి గ్రామ పటం, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వెన్ చిత్రం, చార్ట్ చిత్రాల రూపంలో ప్రదర్శించి గ్రామీణ రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకన్న, గ్రామస్తులు సుధాకర్, కార్యదర్శి చంద్రశేఖర్, రైతులు వెంకటేష్, శ్రీను, వెంకటమ్మ, రాములు, సైదులు లయోల కాలేజీ వ్యవసాయ విద్యార్థులు సత్య, రవి ప్రకాష్, సంతోష్, రాజేష్, బలరాం, శివనందు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-ఆత్మకూర్ఎస్

ఎస్ఐ,కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించాలని పీవైఎల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కునుకుంట్ల సైదులు డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా నిరసన కార్యక్రమం చేపట్టారు.రన్నింగ్ లో పాసైన అభ్యర్థులందరికీ మెయిన్ ఎగ్జామ్‌కు అవకాశం కల్పించాలన్నారు.మల్టీపుల్ ప్రశ్నలకు ఏడు మార్కులు కల్పించాలని కోరారు.హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలుచేయాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు ఎన్నికల హామీలను అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షులు నల్లగొండ నాగయ్య, మండలనాయకులు బయ్య వెంకన్న,బయ్య లింగయ్య, బయ్య చిన్నలింగయ్య, గంగమ్మలు, రామచంద్రు, జుజ్జూరు సత్యం, పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'పై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమం ఈనెల 18న ప్రారంభం కానుండగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మెన్ చందమల్ల జయబాబు అధ్యక్షతన మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడారు.సీఎం కేసీఆర్ చేపట్టిన బృహోత్తరకార్యక్రమం కంటి వెలుగు అన్నారు.కంటి చూపు కోల్పోయిన వారికి ఉచిత ఆపరేషన్లు, చూపు తగ్గిన వారికి కళ్ళజోళ్ళు మొదలగునవి ప్రభుత్వం ఉచితంగా సమకూరుస్తున్నందున కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు క్యాంపుల ఏర్పాటు, జనసమీకరణ, వార్డుల్లో కార్యక్రమాల ఏర్పాటు గురించి తగిన సూచనలు, సలహాలు స్వీకరించామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నీలికొండ వెంకటేశ్వర్లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేరేడుచర్ల వైద్యాధికారిణి పి.నాగిని, కౌన్సిలర్లు షేక్ షహనాజ్, షేక్‌భాషా,అలక సరిత, తాళ్లూరి సాయిరాం,ఐసీడీఎస్ సూపర్‌వైజరు సీహెచ్.నాగరాణి, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

జిల్లాలో వైఎస్ఆర్‌తెలంగాణ పార్టీని బలోపేతం చేస్తాం

నవతెలంగాణ-సూర్యాపేట

షర్మిల నాయకత్వంలో ఏర్పడిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని జిల్లాలో బలోపేతం చేస్తామని జిల్లా అధికార ప్రతినిధి సుతారి శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.రాష్ట్రంలో మాట తప్పని, మడమ తిప్పని రాజన్న రాజ్యం కోసం పేదలకు అండగా షర్మిల ఉంటారని పేర్కొన్నారు. ప్రజాప్రస్థాన పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన ప్రజల సమస్యలను తెలుసుకున్న తమ నాయకురాలు తండ్రి రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో ముందుకు నడుస్తున్నారని తెలిపారు.వైఎస్ఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటయితే ప్రతి ఇంటిలో వృద్ధులు, వికలాంగులు, వింతంతువులు ఎంతమంది ఉంటే అంతమందికి రూ.3వేల పింఛన్ అందిస్తామని కరపత్రాలు ద్వారా ప్రతిఇంటికీ తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా ఆరు అసెంబ్లీ స్థానాలు,ఒక పార్లమెంట్‌స్థానాన్ని తమ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని తెలిపారు.

అంధత్వం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దరమే ప్రభుత్వ లక్ష్యం

నవతెలంగాణ-మునుగోడు

అంతత్వం లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అన్నారు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల ఉన్నత అధికారులకు , ప్రజాప్రతినిధులకు అవగాహనా సదస్సు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈనెల 18 నుంచి నిర్వహించనున్న రెండో విడత కంటి వెలుగు పై అందత్వం నివారించడానికి కంటి వెలుగు కార్యక్రమంతో ఎంతోమంది కంటిచూపు సమస్యతో బాధపడుతున్న ప్రజలకు ఈ కార్యక్రమం తో ఎంతోమందికి కంటి చూపు సమస్య తీరుతుందన్నారు. మండలంలో 27 గ్రామ పంచాయతీలలో 18 ఏండ్లు నిండిన 50934 మందికి కంటి పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ కృష్ణారెడ్డి ఎంపీడీవో జానయ్య మండల వైద్యాధికారి శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-అర్వపల్లి

ఈనెల 13,14వ తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే టీఎస్‌యూటీఎఫ్ ఐదో రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్‌కె.సయ్యద్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.మహాసభలలో తెలంగాణ విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,కేరళ ఎమ్మెల్యే కేకే.శైలజ, ప్రొఫెసర్ నాగేశ్వర్, మాజీ ఎమ్మెల్సీ చుక్కారామయ్య, ఎమ్మెల్సీ అల్లుబెల్లినర్సిరెడ్డి పాల్గొంటున్నారన్నారు.317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, అధిక సంఖ్యలో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ జాజిరెడ్డిగూడెం మండలఅధ్యక్షుడు బి.వీరస్వామి, మండల ఉపాధ్యక్షులు కె.శీనయ్య ఎస్.విజిత, కోశాధికారి ఎన్.వెంకన్న పాల్గొన్నారు.



ఆత్మకూర్ఎస్ : ఈనెల 13,14వ తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి జి .వెంకటయ్య, కేజీబీవీ ఆత్మకూరుఎస్ ప్రధానోపాధ్యాయులు సరస్వతి కోరారు.మండలకేంద్రంలో మహాసభల జయప్రదం కోసం పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు వి.కర్నాకర్‌రెడ్డి,చిలక రమేశ్, ధర్మయ్య,బి.నాగలక్ష్మీ, సీహెచ్.లక్ష్మీప్రసన్న, స్నేహాలత, డి.సైదులు,బి.సైదమ్మ, వెంకట్,రఘు పాల్గొన్నారు.

మోతె: మండలంలోని ఉర్లుగొండ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం ఆ సంఘం జిల్లా కార్యదర్శి చింతరెడ్డి వీరారెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మండలప్రధాన కార్యదర్శి దామల్ల నరేందర్,సాయి, శ్యామ్, శ్రీనివాస్, నర్సయ్య, లక్ష్మీనారాయణ, స్వప్న, అరుణ, రమ పాల్గొన్నారు.



కాలమానిని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ ఉర్దూ జర్నలిస్ట్ యూనియన్-2023 క్యాలెండర్‌ను మంగళవారం ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు అర్షద్‌ఖాన్, జిల్లా అధ్యక్షులు సయ్యద్ నసీరుద్దిన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఉమర్, జనరల్ సెక్రెటరీ ఎం.డి రఫీయుద్దీన్, కోశాధికారి సయ్యద్ ఇబ్రహీం అరీఫ్, ఎండి నసీర్‌హుస్సేన్, ఎండి అర్షద్ హబీబ్, ఎండి సోహైల్, ఎండి ఇద్రీస్ మొహినుద్దిన్, ఎండి రఫీక్‌ఖాన్, ఎండి ఉబైద్, సయ్యద్ జియాఉద్దిన్, ఎండి అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక ఉద్యమకారులను అవమానించడం సరికాదు

నవతెలంగాణ-మిర్యాలగూడ

తమిళనాడు అసెంబ్లీలో గవర్నర్ ఆర్‌యన్ రవి ప్రభుత్వం ఇచ్చిన ప్రసంగంలో పూర్తి పాఠం చదవకుండా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్, సామాజిక ఉద్యమకారులైన పెరియార్,కామరాజ్,అన్నాధురై వంటి సామాజిక ఉద్యమకారులైన పేర్లని అసెంబ్లీలో ఉచ్చరించకపోవడం బాధాకరమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో మాట్లాడుతూ జీవితాంతం సామాజిక న్యాయం,ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయులను విస్మరించి అవమానించడం సరికాదన్నారు.గవర్నర్ రాజ్యాంగ నియమాలకు వ్యతిరేకంగా పోతున్నారని,రాజ్యాంగ నిబంధనలన్నింటిని ఉల్లంఘిస్తున్నారన్నారు.ఆయన వ్యవహార శైలి గవర్నర్ తీరుకే మాయని మచ్చ అన్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు,జానపాటి రవి,చేగొండి మురళి యాదవ్,ఫారూఖ్,అంతటి రాములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా శంకర్‌నాయక్

నవతెలంగాణ-డిండి

లంబాడీల ఐక్య వేదిక ఉద్యోగుల విభాగంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా డిండి మండలం ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన జరుపుల శంకర్ నాయక్ ఇంజనీర్ ఎన్నికయ్యారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించినందుకు వారికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.తనకు ఇచ్చిన ఈ అవకాశాన్ని గిరిజన జాతి కోసం నిరంతరం అంకితభావంతో పని చేస్తానన్నారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సమన్వయ కర్త గుగులోత్ రమేష్,రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్‌కుమార్‌జాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దీక్ష

నవతెలంగాణ -నకిరేకల్

పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు అవకతవకలపై నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండా జలంధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక మెయిన్ సెంటర్లో ఒకరోజు దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిసి ఎస్సి సెల్ అధ్యక్షులు ఆదిమల్ల శంకర్ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షులు పరమేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పన్నాల రాఘవరెడ్డి దీక్ష శిబిరాన్ని సందర్శించి మాట్లాడారు. అనంతరం దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈనెల 13,14వ తేదీలలో రంగారెడ్డి జిల్లా మన్నెగూడ పార్థ కన్వెన్షన్ సెంటర్లో జరిగే టీఎస్‌యూటీఎఫ్ 5వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి నాగమణి పిలుపునిచ్చారు.మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండా వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు.ప్రతినెలా ఒకటవ తేదీనే జీతాలు జమ చేయాలని లేకపోతే ఈఎంఐలకు బ్యాంకు రుణాలపై పెనాల్టీ పడి ఇబ్బందవుతుందన్నారు.మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ కమిటీ అధ్యక్షురాలు జి.వేదశ్రీ, ప్రధానకార్యదర్శి కట్లమధుసూదన్, ఉపాధ్యక్షులు యండి సాజిద్‌అలీ, ఉమాశంకర్,పేరం సైదమ్మ, కర్నాటి శ్రీనివాసరావు, కస్తూరి ప్రభాకర్, నాగరాజు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాంపల్లి



నాంపల్లి మండలంలోని పలు గ్రామాలలో మంగళవారం మునుగోడు శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.గానుగుపల్లి గ్రామంలో రూ.30 లక్షల సీసీరోడ్డు నిర్మాణ పనులను, ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు.మహమ్మదాపురం గ్రామంలో రూ.30 లక్షలు, ఘట్లమల్లేపల్లి గ్రామంలో రూ.30 లక్షలు, తుమ్మలపల్లి గ్రామంలో రూ.45 లక్షలు, రేవల్లి గ్రామంలో రూ.45 లక్షలు, ఫకీర్‌పూర్ గ్రామంలో రూ.25 లక్షలు, మేలవాయి గ్రామంలో రూ.40 లక్షలు, కేతేపల్లి గ్రామంలో రూ.30 లక్షల విలువైన సీసీరోడ్డు నిర్మాణపనులను ప్రారంభించారు.అదేవిధంగా కేతేపల్లి, ఫకీర్ పూర్ గ్రామాలలో ఒక్కొక్క పంచాయతీ కార్యాలయానికి 20 లక్షల రూపాయల నిధులతో కార్యాలయ నిర్మాణకార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు.మేళ్లవాయి గ్రామంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్‌ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత, జెడ్పీటీసీ ఎలుగోటి వెంకటేశ్వర్ రెడ్డి, మండల రైతుబంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం కృష్ణారెడ్డి, వేనేపల్లి వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా నాయకులు ఇట్టం వెంకటరెడ్డి, శీలం జగన్మోహన్ రెడ్డి, పానగంటి వెంకన్న గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహరావు, ప్రధాన కార్యదర్శి కోరె యాదయ్య, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు మునగాల సుధాకర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి బాటలో పయనిస్తున్న గ్రామాలు

నవతెలంగాణ-పెద్దవూర

సీఎం కేసీఆర్ సారథ్యంలో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని సాగర్ ఎంఎల్ఏ నోముల భగత్ అన్నారు.సోమవారం మండలంలోని కొత్తలూరు,గర్నెకుంట, బసిరెడ్డిపల్లి,వెల్మగూడెం గ్రామాల్లో రూ.కోటి వ్యయంతో నిర్మాణం చేపడుతున్న సీసీరోడ్లకు శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి,కట్టెబోయిన గురువయ్య,ఎంపీపీలు అనురాధసుందర్‌రెడ్డి,భగవాన్‌నాయక్,రాష్ట్ర నాయకుడు కర్ణ బ్రహ్మానందరెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ గుంటుక వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ కూరాకుల అంతయ్య, రాష్ట్ర సెక్రెటరీ బషీర్, ఎస్‌కె అబ్బాస్, వాసుదేవుల సత్యనారాయణరెడ్డి, వైస్‌ఎంపీపీ గోనె వివేక్‌రావు, హాలియా మార్కెట్ వైస్‌చైర్మెన్ రామలింగయ్య,సర్పంచులు నరాల కొండయ్య, రావుల శ్రీను,నడ్డి అహల్యమ్మ నడ్డి లింగయ్య యూత్ నాయకులు మెండే సైదులు,మునిరెడ్డి,మల్లా రెడ్డి పాల్గొన్నారు.